ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 16, జులై 2026 16 పేజీలు






# ఇసుక మాఫియా.. ఆగడాలు

## ఇటు ట్రెంచ్... అటు పూడిక..!

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం-బూర్గంపాడు మండలాల్లో అక్రమ ఇసుక వ్యాపారం ఇప్పుడు అధికార యంత్రాంగానికే సవాల్‌గా మారిందా? అధికారులు తవ్విన ట్రెంచ్‌లు గంటలు కూడా గడవకముందే పూడ్చివేసి వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లతో యథేచ్ఛగా అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం చేతులెత్తేసిందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక వ్యాపారం కేవలం దందాగా కాకుండా, కోట్ల రూపాయల సమాంతర వ్యవస్థగా మారిందనే ఆరోపణలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి.





ఇటీవల అక్రమ ఇసుక రవాణాపై వరుస కథనాలు వెలువడడం, ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి పెరగడంతో భద్రాచలం రెవెన్యూ అధికారులు మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు భద్రాచలం శివారులోని పురుషోత్తపట్నం దగ్గర ఉన్న గోదావరి తీరంలోని ఇసుక రీచ్ వద్ద జేసీబీలతో భారీ ట్రెంచ్‌లు తవ్వించారు. వాహనాలు దిగకుండా మార్గాలను మూసివేస్తూ ఫొటోలు తీసి మీడియాకు విడుదల చేస్తూ అక్రమ రవాణాను అడ్డుకున్నామని ప్రకటించారు. అదేవిధంగా బూర్గంపాడు అధికారులు సారపాక గోదావరి బ్రిడ్జి వద్దకు వాహనాలు జరుపుకుంటూ భారీ స్థాయిలో పంచులు కొట్టారు.కానీ ఆ చర్యలు కొన్ని గంటలకే నీరుగారిపోయాయి.

2వ పేజీలో...

ట్రెంచ్‌లపై ట్రాక్టర్ల పరుగు

గోదావరి సమీపంలో గుట్టలుగా అక్రమ ఇసుక నిల్వలు

అధికారుల చర్యలు.. మాఫియాకు నవ్వులాటా?

మైనింగ్ శాఖ ఎక్కడ..? ప్రజా సంఘాల సూటి ప్రశ్న

కోట్ల వ్యాపారం.. కళ్లుమూసిన వ్యవస్థలు

పగలు నిబంధనలు.. రాత్రి అక్రమ రవాణా

సమాచారం లీక్.. దాడులు ఫెయిల్?

రూ.6 వేలకూ ట్రాక్టర్ ఇసుక.. ప్రజల ఆవేదన

స్టాక్ పాయింట్లుగా మారిన గ్రామాలు

మాఫియాకు అడ్డుకట్ట ఎవరు..?

భద్రాచలంలో ఇసుక దందాపై ప్రజా సంఘాల ఆగ్రహం

ట్రెంచ్‌లు తవ్వింది రెవెన్యూ... రాత్రికి పూడ్చేసింది మాఫియా!

భద్రాచలం-బూర్గంపాడులో యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా

## వ్యాయామ ఉపాధ్యాయుడా? వీధి రౌడీనా

విద్యార్థిని చితక బాదిన పీడీ



13వ పేజీలో...




### ఉమ్మడి ఖమ్మం జిల్లా రహదారుల అభివృద్ధికి కేంద్రమంత్రికి

# తుమ్మల లేఖలు

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి నాలుగు ప్రత్యేక లేఖలు..

ఖమ్మంఅశ్వారావుపేట రహదారి నాలుగు వరుసలుగా మార్పు..

ఔటర్ బైపాస్‌లో మిగిలిన 7 కి.మీ లింకుకు మంజూరు కోరిన మంత్రి..

కొత్తగూడెంపాల్వంచలకు 25 కి.మీ బైపాస్ ప్రతిపాద..

భద్రాచలం పట్టణానికి రూ.25 కోట్లతో బైపాస్..

తక్కువ వ్యయంతో శాశ్వత పరిష్కారం.. !!



ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేతజౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీకి నాలుగు ప్రత్యేక లేఖలు రాశారు.

2వ పేజీలో...

# ఇసుక మాఫియా ఆగడాలు

## మొదటి పేజీ తరువాయి..



భద్రాచలంలో అదే రాత్రి ట్రెంచ్‌లను పూర్తిగా పూడ్చేసిన ఇసుక మాఫియా యథావిధిగా వాహనాలను నదిలోకి దించి భారీ యంత్రాలతో ట్రాక్టర్లలో నింపి ఇసుక తరలించడం సంచల నంగా మారింది. ఇది అధికార యంత్రాంగం వైఫల్యమా?, మాఫియా ధైర్యానికి నిదర్శనమా? లేక అధికారులతో మాఫియాకున్న లోపాయి కారి అవగాహన అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



స్థానికంగా ఇసుక మాఫియాకు రాజకీయ అండదండలు ఉన్నాయనే ప్రచారం బలంగా వినిపిస్తోంది. అధికారుల కదలికలు, తనిఖీల సమాచారం ముందుగానే చేరుతున్నందున ప్రతి దాడి ముందే మాఫియా అప్రమత్తమవుతోందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో దాడులు కేవలం చూపుడుబొమ్మలుగా మారుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

భద్రాచలం పట్టణ పరిసరాలతో పాటు బూర్గంపాడు, సారపాక, నాగినేనిప్రోలు, ఉప్పుసాక, పినపాక ప్రాంతాల్లో గోదావరి, కిన్నెరసాని వాగుల నుంచి రాత్రింబవళ్లు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. అనేక గ్రామాలు అక్రమ ఇసుక నిల్వ కేంద్రాలుగా మారిపోయాయని, ఎక్కడ చూసినా ఇసుక గుట్టలే కనిపిస్తున్నాయని అంటున్నారు.

అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే... ఇంత భారీ స్థాయిలో అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నప్పటికీ మైనింగ్ శాఖ మాత్రం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ రవాణాను అరికట్టాల్సిన శాఖ ఎక్కడ ఉంది? ఎందుకు మౌనం పాటిస్తోంది? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సమీపంలోనే గోదావరి నుంచి ఇసుక తీస్తున్నా సాధారణ ప్రజలు మాత్రం ఒక ట్రాక్టర్ ఇసుక కోసం రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ దందాను అరికట్టి పారదర్శక విధానంలో ఇసుకను అందుబాటులోకి తీసుకొస్తే నిర్మాణ రంగానికి, సామాన్య ప్రజలకు ఊరట లభిస్తుందని అభిప్రాయపడుతున్నారు.

అక్రమ ఇసుక వ్యాపారంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం గండిపడుతోందని, అయినా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇసుక మాఫియాపై ఉమ్మడి దాడులు నిర్వహించి అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో ప్రజలే ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాయి

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రహదారుల అభివృద్ధికి కేంద్రమంత్రికి తుమ్మల లేఖలు..

## మొదటి పేజీ తరువాయి..

ఖమ్మంఅశ్వారావుపేట రహదారి నాలుగు వరుసలుగా మార్పు, ఖమ్మం ఔటర్ బైపాస్‌లో మిగిలిన లింకు మంజూరు, కొత్తగూడెంపాల్వంచ పట్టణాలకు బైపాస్ నిర్మాణం, భద్రాచలం పట్టణానికి బైపాస్ మంజూరుపై ఈ లేఖల్లో ఆయన వివరించారు. భద్రాచలం పట్టణానికి బైపాస్.. కరకట్ట హైవేతో పోలిస్తే అత్యంత తక్కువ ఖర్చు...ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు ఉత్తరాది రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి30 ప్రస్తుతం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఉన్న భద్రాచలం పట్టణం నడిబొడ్డు గుండా వెళ్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. ఇసుక లారీలు, పారిశ్రామిక, వ్యవసాయ వాహనాలతో పాటు ఏటా భారీ సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీ కలగలిసి తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. 10 కిలోమీటర్ల పరిధిలోనే తొమ్మిది ప్రమాద ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్లు) ఏర్పడి, ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన పండుగల సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం భారీ వాహనాలను గంటల తరబడి నిలిపివేయాల్సి రావడంతో భక్తులకు తీవ్ర అసౌకర్యం, సరుకు రవాణాకు ఆలస్యం, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల భద్రాచలం కరకట్ట మీదుగా ప్రత్యామ్నాయ హైవే నిర్మాణ ప్రతిపాదన తెరపైకి వచ్చినా, దానికి రూ.120 కోట్ల భారీ వ్యయం అవుతుందని మంత్రి గుర్తుచేశారు. అదే భద్రాచలం పట్టణానికి ప్రత్యేక బైపాస్ రోడ్డు నిర్మిస్తే కేవలం రూ.25 కోట్లతోనే పూర్తి చేయవచ్చని, ఖర్చు తక్కువగా ఉండటమే కాకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ బైపాస్‌తో దీర్ఘకాలిక ట్రాఫిక్ రవాణాకు, ముఖ్యంగా భారీ వాణిజ్య వాహనాలకు పట్టణం గుండా వెళ్లే అవసరం తప్పుతుందని, భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం లభిస్తుందని, ప్రమాదాలు గణనీయంగా తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని, సరుకు రవాణా మెరుగుపడి ప్రాంత పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎన్‌హెచ్30 వ్యూహాత్మక ప్రాధాన్యతను, భద్రాచలంలో రహదారి భద్రత అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని బైపాస్ నిర్మాణానికి పరిపాలన, ఆర్థిక అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని మంత్రి కోరారు. ఖమ్మంఅశ్వారావుపేట నాలుగు వరుసలుగా మార్చాలిజాతీయ రహదారి 365బీబీలోని ఖమ్మంఅశ్వారావుపేట మార్గాన్ని, జాతీయ రహదారి 563లోని వరంగల్‌ఖమ్మం మార్గాన్ని తొలుత నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదించినట్లు మంత్రి గుర్తుచేశారు. అయితే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ప్రస్తుత రహదారుల విస్తరణకు బదులు ఖమ్మందేవరపల్లి (365బీజీ), వరంగల్‌ఖమ్మం (163జీ) పేరుతో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ రహదారులను చేపట్టిందని తెలిపారు. దీంతో ప్రస్తుత 365బీబీ, 563 రహదారుల విస్తరణ పక్కనపెట్టినట్లు వివరించారు. ఖమ్మం, వెంకటాయపాలెం, తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు, వైరా, పినపాక, తల్లాడ, అంజనాపురం, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, గంగారం, మండలపల్లి, అశ్వారావుపేట తదితర జనావాసాల గుండా సాగే ఈ 122 కిలోమీటర్ల రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి కొనసాగుతుందని, సుమారు 40 బ్లాక్‌స్పాట్లు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, ప్రాంత అభివృద్ధి దృష్ట్యా ఈ మార్గాన్ని కేంద్ర రహదారుల శాఖకు (మోర్త్) తిరిగి అప్పగించి, నాలుగు వరుసల పనులకు ప్రత్యేక కేసుగా పరిగణించి మంజూరు చేయాలని కోరారు. ఖమ్మం ఔటర్ బైపాస్‌లో మిగిలిన 7 కిలోమీటర్ల లింకు..గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణంతో ఖమ్మం పట్టణానికి పశ్చిమ, దక్షి ణ, ఆగ్నేయ దిశల్లో బైపాస్ ఏర్పడిందని, సూర్యాపేటఖమ్మం నాలుగు వరుసల రహదారి, ఖమ్మంకురవి (365ఏ) పనులతో ఉత్తర భాగం కూడా పూర్తవుతుందని మంత్రి తెలిపారు. దీంతో ప్రతిపాదిత ఖమ్మం ఔటర్ బైపాస్‌లో దాదాపు 80 శాతం సిద్ధమైందని, అయితే ఖమ్మంకురవి మార్గానికి, వరంగల్‌ఖమ్మం (163జీ) మార్గానికి మధ్య ఆగ్నేయ దిశలో 7 కిలోమీటర్ల కీలక అనుసంధాన లింకు మిగిలి ఉందని వివరించారు. ఖమ్మంకురవి మార్గాన్ని అమరావతినాగపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే లింకుతో అనుసంధానిస్తే ఖమ్మం చుట్టూ నిరంతర రింగ్ రోడ్డు పూర్తిస్థాయిలో సాకారమవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ లింకు పూర్తయితే ఖమ్మం చుట్టూ అన్ని జాతీయ రహదారుల మధ్య నిరంతర అనుసంధానం ఏర్పడి, పట్టణంలోకి భారీ వాహనాల రాకపోకలు తగ్గి, రద్దీ, ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. గత రెండు వార్షిక ప్రణాళికల్లో ఈ ప్రతిపాదన చేర్చినా నిధులు మంజూరు కాలేదని గుర్తుచేస్తూ, ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టిన నేపథ్యంలో మిగిలిన లింకుకు ప్రాధాన్యతపై పరిపాలన, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం, పాల్వంచలకు బైపాస్ అవసరం..ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల మీదుగా సాగే జాతీయ రహదారి 30, ప్రస్తుతం కొత్తగూడెం, పాల్వంచ పారిశ్రామిక పట్టణాల నడిబొడ్డు గుండా వెళ్తుండటంతో తీవ్ర ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు, పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి తెలిపారు. ఇసుక లారీలు, పారిశ్రామిక, వ్యవసాయ వాహనాల రాకపోకలతో సుమారు 23 బ్లాక్‌స్పాట్లు ఏర్పడి ప్రాణనష్టం సంభవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరెల్లి కొత్తగూడెం మధ్య ఎన్‌హెచ్930 పూర్తయితే ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కారుకొండ, సూరారం, రామవరం, లక్ష్మీ దేవిపల్లి, ఓల్డ్ పాల్వంచ, జగన్నాథపురం మీదుగా 25 కిలోమీటర్ల బైపాస్ నిర్మించి, ఎన్‌హెచ్930పి, ఎన్‌హెచ్30లను అనుసంధానించాలని మంత్రి ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుతో రహదారి భద్రత మెరుగుపడటంతో పాటు, ప్రయాణ సమయం తగ్గి, పారిశ్రామిక, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని పేర్కొంటూ, ప్రాధాన్యతపై మంజూరు ఇవ్వాలని కోరారు.



# బడినే... బార్‌గా మార్చిన మాస్టర్

**మద్యం తాగి బడికి వస్తున్న మాస్టర్ మాకు వద్దు అంటూ నిరసన తెలిపిన విద్యార్థులు**

**బడి నుండి విద్యార్థులను ఇంటికి తీసుకెళుతున్న తల్లిదండ్రులు**

**వ్యవస్థనే బ్రష్ట్ పట్టిస్తున్నాడు మాస్టరు అంటూ తోటి ఉపాధ్యాయులు**

**మాస్టర్‌ని పద్ధతి మార్చుకోవాలని హెచ్‌ఎమ్ చెప్పిన మారని మాస్టర్**

చంద్రుగొండ, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో బడినే బార్ గామార్చిన మాస్టర్ పై విద్యార్థులు నిరసన తెలిపిన ఘటన బుధవారం మండలంలోని హల్ చల్ చేసింది...... విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించవలసిన మాస్టరే మద్యానికి బానిసై బడిలో చదువుకునే విద్యార్థిలే చీదరించుకునే స్థాయికి చేరి విద్యార్థుల ముందే తలదించుకునేలా ఓ మాస్టర్ చేసిన ఘటనపై సభ్య సమాజాన్ని తలదించుకునేలా జరిగిన ఘటనపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం...

చంద్రుగొండ మండలం మద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ.... మాస్టర్ బయటే కాకుండా బడిలోనే మద్యం తాగుతూ బడినే బార్ గా మార్చిన ఫిజిక్స్ సబ్జెక్ట్ నేర్పిస్తున్న మాస్టర్ ప్రతిరోజు బడికి వచ్చే ముందే మద్యం తాగి బడికి హాజరవుతూ.....ఏకంగా బడిలోనే కూర్చొని తాగే స్థాయికి మాస్టర్ మారి పోవడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రుల కు మాస్టర్ ప్రవర్తన తీరుపై తెలిపినారు దీంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల కు గతంలోనే కొందరు తల్లిదండ్రులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పాఠశాలలో పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో తల్లిదండ్రులు శాంతించినారు.

అయినా మాస్టర్ లో మార్పు రాకపోవడంతో మాస్టర్ను నీ హెచ్‌ఎం మందలించినారుదాంతో గత సంవత్సరం మే నెలలో మాయమైన మాస్టర్ మళ్లీ ఈ సంవత్సరం జూలై నెల 15వ తారీఖున పాఠశాలకు జాయినింగ్ ఆర్డర్తో బుధవారం రావడంతో విద్యార్థులు ఆందోళన చెందారు వెంటనే తమ తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో పాఠశాలకు కొందరి విద్యార్థులు తల్లిదండ్రులు చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేసినారు ఆ పాఠశాలలో చదువుకుంటున్న వందమందికి పైగా విద్యార్థులతో పాటు కొందరు తల్లిదండ్రులు పాఠశాల గేటు ముందు కూర్చుని నిరసన తెలిపారు మద్యం తాగి వస్తున్న మాస్టర్ మాకు వద్దు మాకు పాఠాలు చెప్పడం లేదు మేము చదువుని కోల్పోతున్నాము. ఫిజిక్స్ సార్ డాం డాం అంటూ నిరసన వ్యక్తం చేసినారు కొందరు విద్యార్థులు ప్రబాత వార్తా ముందు ఫిజిక్స్ మాస్టర్ తాగి క్లాస్ రూమ్ లోకి రావడంతో చదువుకో లేకపోతున్నాము అంటూ అందుకే పాఠశాల నుండి వెళ్లాలని అనుకుంటున్నామని అన్నారు మా పాఠశాలకు ఆ మాస్టర్ నీ రాకుండా ఉన్నత అధికారులు చూడాలని వేడుకున్నారు

అట్లానే అతని పై చర్యలు తీసుకోవాలని కోరినారు వీరికి మద్దతుగా అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తోటి ఉపాధ్యాయులు సైతం ఆ మాస్టర్ చేసిన పనికి. వ్యవస్థనే తలదించుకునేలా వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసినారు

ఇకపోతే .....మద్దుకూరు.... పాఠశాలలో జరిగిన ఘటనపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులని .....వివరణ కోరగా పాఠశాలకు మద్యం తాగి వస్తున్నాడు అన్నమాట నాకే కాదు గ్రామంలో అందరికీ తెలిసిన విషయమే అన్నారు గత సంవత్సరంలో మందలించడంతో మాయమైన ఈ మాస్టర్ నుతన పద్ధతి మార్చుకోవాలని చెప్పిన మార్చుకోలేదు అన్నారు ఇప్పటికే కొందరు తల్లిదండ్రులు వారి పిల్లల్ని కొందర్ని తీసుకెళ్లారు పాఠశాలలో జరుగుతున్న ఘటనలతో ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పాఠశాల నడిచేలా చూడాలని తెలిపారు

మళ్లీ నిన్న అనగా మంగళవారం మండలంలో మళ్లీ జిల్లా కలెక్టర్ పర్యటించి చంద్రుగొండ మండల కేంద్రంలోని ఉన్న జిల్లా ఉన్నత పాఠశాలలను సందర్శించిన మరునాడే మండల విద్యాశాఖ కార్యాలయానికి కుతవేటు దూరములో ఉన్న మద్దుకూరు గ్రామములో ఉన్న జిల్లా ఉన్నత పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమనే చెప్పాలి మద్యం తాగి వచ్చిన మాస్టర్ ఉంటే మా పిల్లల్ని ఇంటికి తీసుకెళ్తాంగోపాల్ రావు బడికి మద్యం తాగి వచ్చి క్లాస్ రూమ్ లో పిల్లలకు ఏమి బోధిస్తారని మండిపడ్డారు రాష్ట్రంలో చిన్న పిల్లలపై జరుగుతున్న. అగత్యాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి మద్యం మత్తులో జరగరాని ఘోరము ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు మాకు అబ్బాయి కాబట్టి ఏలాంటి ఇబ్బంది లేదు అదే అమ్మాయిలు ఉన్న తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటని నిలదీశారు మాస్టర్ ని మారిస్తే ఇక్కడే ఉంచుతం లేదంటే మేమే బడిని మారుస్తామని అన్నారు. మద్యం తాగొస్తున్న మాస్టర్ ని మారుస్తారా లేక మా పిల్లల్ని మార్చుకోమంటారా......లక్ష్మా చారి

మద్యం తాగి వస్తున్న మాస్టర్ ని మారుస్తారా లేక మా పిల్లల్ని వేరే బడికి మార్చుకోమంటారా అంటూ అక్కడున్న ఉపాధ్యాయులను లక్ష్మాచారి నిలదీశారు ఇట్లాంటి వారితో చదువులు నేర్పిస్తే పిల్లలు భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు

ఇదే విషయంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాస్టర్ ని వివరణ కోరగా...

గతంలో కాకుండా చూసుకుంటాను అన్నారు కొన్ని అనారోగ్య కారణాల వల్ల బడికి రాలేకపోయాను మద్యం తాగి బడికి రాలేదు అంటూ వివరణ ఇచ్చారు

# దమ్మపేట పట్టణంలో 17న గ్రంథాలయం శంకుస్థాపన కార్యక్రమం

*దమ్మపేట, జూలై 15 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేట పట్టణంలో ఈనెల 17వ తేదీ శుక్రవారం నూతన గ్రంథాలయం నిర్మాణం కొరకు శంకు స్థాపన కార్యక్రమం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, గ్రంథాలయ చైర్మెన్ వీరబాబు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొంటున్నారని కావున మండలంలోని 31 గ్రామపంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కక్కిరాల కోరారు.



# ముద్రగడ పద్మనాభం మృ తి తీరని లోటు

*అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:*

కాపు నేత ముద్రగడ పద్మనాభం మృతి తీరని లోటు అని అశ్వారావుపేట



మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు అన్నారు. బుధవారం పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ వద్ద ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు, చిన్నం శెట్టి సత్యనారాయణ, కౌన్సిలర్లు కట్ట సింధు, దండా బత్తుల ఆదిలక్ష్మి   మ్మ, కొట్టే నాగ సునీత, తిరుమల శెట్టి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు నో చెప్పండి

**చికిత్స తర్వాత కొత్త జీవితాన్ని ప్రారంభించండి**

**డీఅడిక్షన్ సెంటర్‌లో బాధితులకు డీఎస్పీ అరుణ్ కుమార్ భరోసా**

*భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:*

మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ బంధాలు, సామాజిక గౌరవం తీవ్రంగా దెబ్బతింటాయని భద్రాచలం డివిజన్ డీఎస్పీ ఎం. అరుణ్ కుమార్ హెచ్చరించారు. భద్రాచలం పట్టణ సీఐ నాగరాజుతో కలిసి స్థానిక డీఅడిక్షన్ సెంటర్‌ను బుధవారం సందర్శించిన ఆయన, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ, చికిత్స పూర్తయిన తర్వాత పాత అలవాట్లకు పూర్తిగా స్వస్తి చెప్పి ఆత్మవిశ్వాసంతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని బాధితులకు సూచించారు. మాదకద్రవ్యాలు, మద్యం వంటి మత్తు పదార్థాలు వ్యక్తిని మాత్రమే కాదు, మొత్తం కుటుంబాన్ని కష్టాల్లోకి నెడతాయని వివరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వ్యసన విముక్తి కోసం పోలీసులు, వైద్యులు, కుటుంబ సభ్యులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్ఐ స్వప్న, డీఅడిక్షన్ సెంటర్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు



# మైనర్ బాలికపై సామూహిక లైంగిక దాడి

**కేసు ఛేదించిన కొత్తగూడెం 2 టౌన్ పోలీసులు**

**నలుగురు నిందితుల అరెస్ట్..**

**3 ఆటోలు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం**

*కొత్తగూడెం క్రైమ్, జూలై 15 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసును కొత్తగూడెం 2వ టౌన్ పోలీసులు ఛేదించారు. కేసుకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, ఘటనలో ఉపయోగించిన మూడు ఆటోలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్



స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఆదినారాయణ వివరాలు వెల్లడించారు. గరీబ్‌పేటకు చెందిన ఓ మైనర్ బాలికను ప్రధాన నిందితుడు మారి రామకృష్ణ ప్రేమ పేరుతో నమ్మించాడు. ఈ నెల 3న జాలే నవీన్, గణేష్ సహకారంతో ఆటోలో ఓల్డ్ డిపో ప్రాంతంలోని వెంకటేష్ గదికి తీసుకెళ్లి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఈ విషయం తెలిసిన కలకుంట్ల విజేందర్ జూలై 4న, బడేటి మహేష్ జూలై 5న వేర్వేరు రోజుల్లో బాధితురాలిపై లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. జూలై 11న బాధితురాలు జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పడంతో అదే రోజు కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కొత్తగూడెం ఎస్‌డీపీఓ ఎల్. ఆదినారాయణ ఆధ్వర్యంలో జూలై 15న ప్రధాన నిందితుడు రామకృష్ణతో పాటు కలకుంట్ల విజేందర్, బడేటి మహేష్, జాలే నవీన్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మూడు ఆటోలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును భారతీయ న్యాయ సంహిత లోని సంబంధిత సెంక్షన్లు 137(2), 78, 65(1) బీఎన్ఎస్, పోక్సో యాక్ట్ సెక్షన్ 3 r/w 4, 5 r/w 6, SC ST Act సెక్షన్ 3(2)(V), 3(2)(Va) చట్టం కింద నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. మైనర్ల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ లేదా 100కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పాములేరు వాగులో అక్రమ ఇసుక రవాణాపై దాడి:

**రెండు ట్రాక్టర్ల సీజ్**

*ములకలపల్లి , జూలై 15 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని పాములేరు వాగు నుంచి నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం మెరుపు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. వాగు పరివాహక ప్రాంతం నుండి కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా, టాస్క్ ఫోర్స్ బృందం రంగంలోకి దిగి వారిని పట్టుకుంది. ఈ దాడిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, సీజ్ చేశారు. అనంతరం వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై మధు ప్రసాద్ స్పందిస్తూ... అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి సహజ వనరులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.






# నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్

**నిబంధనల ఉల్లంఘనులపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు**

**36 కేసులు నమోదు, రూ.7,510 జరిమానా విధింపు**

*కొత్తగూడెం క్రైమ్, జూలై 15 ప్రభాతవార్త:*

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఈ రోజు ఉదయం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధానంగా నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలే లక్ష   ్యంగా ఈ డ్రైవ్ కొనసాగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా నిబంధనలను ఉల్లంఘించిన మొత్తం 36 వాహనాలపై పోలీసులు కేసులు నమోదు చేసి, రూ. 7,510 జరిమానా విధించి వసూలు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, వాహన యజమానులు అందరూ తమ వాహనాలకు నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా కనిపించే నంబర్ ప్లేట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నంబర్ ప్లేట్లను వక్రీకరించడం, అంకెలను మార్చడం లేదా స్పష్టంగా కనిపించకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పట్టణంలో రోడ్డు భద్రతను పటిష్టం చేయడానికి ఇటువంటి డ్రైవ్ లు నిరంతరం చేపడుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ ఆత్మహత్య

*కల్లూరు, జులై 15, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామానికి చెందిన జానపాటి శారద (47) తోటి కోడళ్ల మధ్య చిన్న వివాదంతో దుర్భాషలాడుకుంటూ ఉండడంతో మనస్పర్ధలు రావడం వలన మందు గోలీలు మింగి ఆత్మహత్యకు పాల్పడినట్టు స్థానికులు తెలిపారు. ఆమెకు భర్త, ఒక కూతురు ఉంది. ఈ విషయమై కూతురు అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు. భౌతిక దేహమును కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేసినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఆశ వర్కర్లు ఆమె అకాల మృతికి సంతాపాన్ని సానుభూతిని తెలుపుతూ నివాళులర్పించారు.



# ఎస్ ఐ ఆర్ సర్వేలో ప్రతి ఓటరు పేరు నమోదు కావాలి

*కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*

ఎస్ ఐ ఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సూచనలతో బుధ వారం కామేపల్లి మండలం తాళ్ల గూడెం పంచాయతీ బూత్‌లను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమోతు వెంకట నరసయ్య సందర్శించారు. ఈ సంద ర్భంగా ఓటరు నమోదు ప్రక్రియను బి ఎల్ వో విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు తప్పకుండా నమోదు అయ్యేలా బి ఎల్ వో తో సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకా రాలు అందించాలని కోరారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన పత్రాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లమోతు నగేష్, సింగం రామకృష్ణ, ఓటర్లు పాల్గొన్నారు.






# ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ ప్రతినిధులతో సమీక్ష సమావేశం

ఒక్క ఓటరూ మిస్ కాకుండా బీఎల్ఓలకు సహకరించాలి

ఓటీపీ ఇతరులకు చెప్పడం నేరం.. అప్రమత్తంగా ఉండాలి

సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం, జూలై 15 (ప్రభాతవార్త):**

పారదర్శక, తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పన కోసం భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు బూత్ లెవల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు.బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ షెడ్యూల్, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, అనుసరించాల్సిన విధివిధానాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25 నుంచి ప్రారంభమైన ఇంటింటి సర్వేలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తూ ఓటర్ల వివరాలు నమోదు చేస్తున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క అర్హుడైన ఓటరూ మిస్ కాకుండా ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించి ఫారాలు నింపేలా చూడాలని కోరారు.ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా, మరణించారా, రెండు చోట్ల



పేర్లు నమోదయ్యాయా వంటి అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. మాజీ ప్రజాప్రతినిధులు, వీఐపీల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీని ఇతరులతో పంచుకోవద్దని, అలా చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ఎస్ఐఆర్2026 షెడ్యూల్ ప్రకారం ఇంటింటి గణన జూన్ 25 నుంచి జూలై 24 వరకు, ముసాయిదా ఓటరు జాబితా జూలై 31న ప్రచురణ, క్లెయిమ్స్ అభ్యంతరాల స్వీకరణ జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు, విచారణలు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు నిర్వహించి, తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1, 2026న ప్రచురించనున్నట్లు వెల్లడించారు.సమావేశంలో తహసీల్దార్ రవికుమార్, ఎన్నికల డీటీ గోపాలకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఏరియా ఆసుపత్రిపై బీఆర్ఎస్ రణబేరి

వైద్య సేవలపై ప్రభుత్వాన్ని నిలదీసిన రావులపల్లి

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలంటూ నిరసన దీక్ష

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్

భద్రాచలం, ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రణబేరి నిరసన దీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత, రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదని, అత్యవసర వైద్య సదుపాయాలు తగిన స్థాయిలో లేవని ఆరోపిస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు



తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు మానె రామకృష్ణ మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజారోగ్య వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో వైద్యుల కొరత, పరికరాల లేమి, రోగులకు అవసరమైన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ స్థాయికి అభివృద్ధి చేసి ఆధునిక వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి మరింత విస్తృత స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు

# అన్నదానంతో ఆదర్శం

వృద్ధులు, వికలాంగులకు భోజన వితరణ

**భద్రాచలం, జూలై 15 (ప్రభాతవార్త):**



పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలోని వృద్ధులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలనీకి చెందిన నాసు రవికుమార్ తన తల్లిదండ్రులు రామస్వామి, సోమలక్ష్మి ్మ, పిల్లలు హేమశ్రీ, హర్షిత్ సేన్ పేరుమీద ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నాసు రవికుమార్ మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. భవిష్యత్తులో కూడా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.సంస్థ అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పట్టణంలోని ప్రముఖులు తమ తల్లిదండ్రులు, పిల్లల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి సందర్భాల్లో వృద్ధులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి సంస్థకు చేయూతనివ్వాలని కోరారు. సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాసు రవికుమార్ దంపతులు, రావడి రంజిత్, వినయ్ కుమార్, మహిసాక్షి రామాచారి, మానవ హక్కుల సంఘం నాయకులు కృష్ణ శ్రీనివాసరావు, భుక్య కిషన్, కుంజా అర్జున్, ట్రైబల్ హెల్ప్ హాండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెనుబల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు స్థానిక సర్పంచ్ పద్దం చిన్నక్క దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ ఎంఈఓ సున్నం సమ్మయ్య చేతుల మీదుగా బుధవారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు మండల పరిధిలోని ఇందిరా మహిళా శక్తి సభ్యులు కుట్టిన ఏకరూప దుస్తులను విద్యా ర్థినిలకు రెండు జతలు చొప్పున అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు.ఏపిఎం జగదీష్ ఎస్ఓ శోభ దుమ్ముగూడెం హై స్కూల్ హెచ్ఎం శాస్త్రి ఏజే ప్రభాకర్ పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు అంకితభావం పనిచేయాలి

ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మురళి

మారుమూల ఎర్రంపాడు సందర్శన

**చర్ల ,జులై 15, (ప్రభాతవార్త)**చర్ల మండలంలోని మారుమూల ప్రాంతమైన ఎర్రంపాడు అటవీ గ్రామాన్ని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మురళి బుధవారం సందర్శించారు.ద్వి చక్రవాహనంపై అటవీ మార్గాన ఆయన గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని జీవికె పాఠశాలను ఆయన సందర్శించారు. బోధన అంశాలపై చిన్నారుల ను అడిగి తెలుసుకున్నారు. విద్య ప్రమాణాలు సవ్యంగా లేపడడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించడం ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు వేయగలుగుతారని అన్నారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత గురువులపైనే ఉందన్నారు. ఐ టీ డీ ఏ పీఓ రాహుల్ చొరవ తో పాఠశాలకు సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులందరినీ విధిగా పాఠశాలకు పంపి బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీల సమస్యలపై ఆయన వారితో మాట్లడారు. తమకు రహదారి సౌకర్యం కల్పించాలని విన్నవించారు. పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుడిని నిమించాల అన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు పివో దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.





## మండలంలోజె జి యుప పథకం ద్వారా

# విద్యుత్ పనులు వేగవంతం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం ఏజెన్సీ ప్రాంతంలో జెజియుప పథకం ద్వారా విద్యుత్ పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం విద్యుత్ శాఖ ఏఈ మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారుదుమ్ముగూడెం మండల పరిధిలో ఈ పథకం క్రింద విద్యుత్ మౌలిక అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 6.3 కేవీ విద్యుత్ లైన్లు 7.1 కి.మీ. మేర ఏర్పాటు చేయడంతో పాటు వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో 36 సింగిల్ ఫేజ్ 25 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారుఅదేవిధంగా విద్యుత్ సరఫరా అందని మారుమూల ప్రాంతాల్లోని గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు 64 కి.మీ ఎల్ టి (లో టెన్షన్) మూడు వైర్ల లైన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారుఈ పథకం కింద ఇప్పటివరకు 824 కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసి వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందించబడిందనీ మరికొన్ని గ్రామాల్లో పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయనీ ఆయన మండల ప్రజలకు తెలిపారు ఈ పథకం నిబంధనల ప్రకారం మూడు ఫేజ్ విద్యుత్ సరఫరా కల్పించే అవకాశం లేదనీ మూడు ఫేజ్ విద్యుత్ అవసరమున్న ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలనా అనుమతులు పొందిన అనంతరం ప్రత్యేకంగా విద్యుత్ సరఫరా కల్పించబడుతుందనీ దుమ్ముగూడెం మండలంలోని అన్ని గ్రామాలను ఈ పథకం ద్వారా దశలవారీగా పూర్తి చేయడం లక్ష ్యంగా పనులు కొనసాగుతున్నాయనీ విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు

# వెంకటాద్రి ఆశయాలకు కృషిచెయ్యాలి

ట్రైని డిప్యూటి కలెక్టర్ మురళీ

**చర్ల ,జులై 15, ( ప్రభాతవార్త )** స్వాతంత్ర సమరయోధులు తామరపత్ర గ్రహిత కి,శే చింతల చెర్వు వెంకటాద్రి సేవలు మరవలేవని మహనీయుల ఆశయాలు ప్రతి ఒక్కరికి అనుసరించాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళీ పిలుపునిచ్చారు. రైస్ పేటలోని శైలజ విహార్ లో బుధవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వెంకటాద్రి 40వ వర్ధంతి సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. విలువలు నేర్పిన మహనీయుల వారసులుగా హైకోర్టు న్యాయవాది సతీష్ కుమార్, రమణ లు చేస్తున్న సేవలు స్పూర్తిదాయకమని కొని యాడారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, సర్పంచి పూజారి సామ్రాజ్యం, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, చీమలమర్రి మురళీ,,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నుంచి ఆమరాజు గట్టయ్య బహిష్కరణ

**పాల్వంచ టౌన్, జూలై 15 (ప్రభాత వార్త):**



సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పాల్వంచ పట్టణ సెల్ శాఖ కమిటీ సభ్యుడు, సాధారణ సభ్యుడు ఆమరాజు గట్టయ్యను పార్టీ నుంచి బహిష్కరించినట్లు పట్టణ శాఖ కార్యదర్శి కామ్రేడ్ మంకెన వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంత కాలంగా పార్టీ కార్య కలాపాలకు దూరంగా ఉంటూనే, గత వారం రోజులుగా పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం, నిర్మాణ రాచ కత్త్వానికి పాల్పడడం, పార్టీ సభ్యులను ముఠాలుగా విభజించి ఇతర పార్టీల్లోకి వెళ్లేలా ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై పలుమార్లు గట్టయ్యకు సూచనలు చేసినప్పటికీ ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో పార్టీ నియమావళి మేరకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పాల్వంచ పట్టణ సెల్ శాఖ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని, ఇకపై గట్టయ్యకు పార్టీతో ఎలాంటి సంబంధం లేదని మంకెన వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

## సార్ ప్రత్యేక క్యాంపుకు సహకరించండి

### 40వ డివిజన్ ఓటర్లను కోరిన కార్పొరేటర్ అడుసుమల్లి సాయిబాబా

**పాల్వంచ, జూలై 15 (ప్రభాతవార్త):**



ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం సందర్భంగా, 40వ డివిజన్ కార్పొరేటర్ అడుసుమల్లి సాయిబాబా సహకారంతో 40వ డివిజన్ ఓటర్ల సౌకర్యార్థం ఇన్‌చార్జ్ బీఎల్ఓ మంజుల జీఎస్ కన్వెన్షన్ హాల్ (గణేష్ సాయి ఫంక్షన్ హాల్) వద్ద ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నారు. 40వ డివిజన్‌కు చెందిన ఓటర్లు తమకు సంబంధించిన డిక్లరేషన్ ఫారాన్ని తీసుకుని, అవసరమైన ఆధారాలను జతచేసి పూర్తిగా నింపి ఇక్కడే బీఎల్ఓ కి అందజేయవచ్చు. ఫారాలు కూడా కేంద్రంలోనే అందుబాటులో ఉన్నాయి. 40వ డివిజన్‌కు చెందిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఫారాలను సకాలంలో సమర్పించి తమ ఓటు హక్కుని పొందగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్, జీఎస్ కన్వెన్షన్ హాల్ అధినేత చలవాది ప్రకాష్, గోపి కిరణ్, సిపిఐ నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదు.. పేద ప్రజల గొంతుక..

### రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం టౌన్, జూలై 15 ప్రభాతవార్త:** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదని పీడిత ప్రజల గొంతుక అని హక్కులను కాపాడే ఒక గొప్ప ఆయుధమని సమాజం మార్పు కోసం పరదర్శకమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును రక్షించుకోవాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు డా. నయీమ్ ఖురేషి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సామాగ్రా సవరణలో భాగంగా మీ అమూల్యమైన ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని ఏదైనా సందేహాలు ఉంటే తన ఆఫీసులో సహకారం పొందే విధంగా ఏర్పాటు చేశామన్నారు.

## ఏలినో ప్రభావం నేపథ్యంలో తక్కువ నీటి పంటల సాగుపై రైతులకు అవగాహన

### పేట చెరువును సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు.



**పాల్వంచ టౌన్, జూలై 15 (ప్రభాత వార్త):** ఏలినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సూచించారు. బుధవారం పాల్వంచ మండలంలోని పేట చెరువును సందర్శించిన ఆయన, చెరువులోని నీటి నిల్వలను, పరిసర ప్రాంత వ్యవసాయ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై మాట్లాడిన జిల్లా వ్యవసాయ అధికారి, పూర్తిగా వర్షాలపై ఆధారపడే పంటల కంటే తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు. ఏలినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, మార్గదర్శకాలను వ్యవాయ శాఖ ద్వారా నిరంతరం అందిస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, మండల వ్యవసాయ అధికారి శంభోశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని పంటల ఎంపిక, నీటి నిర్వహణపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## అక్రమంగా పుస్తకాల నిల్వ ఉంచిన ఇల్లు సీజ్

**కొత్తగూడెం, జూలై 15 (ప్రభాతవార్త):**





మండలంలోని సంజయ్‌నగర్‌లో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో భారీగా పాఠశాల పుస్తకాలు నిల్వ ఉంచారన్న విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో అధికారులు రంగంలోకి దిగారు. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఇంటి కిటికీ గుండా పరిశీలించగా పెద్ద సంఖ్యలో పుస్తకాలు కనిపించాయి. వాటిపై "శ్రీ చైతన్య స్కూల్" అని ముద్రించి ఉండటాన్ని అధికారులు గుర్తించారు. అనంతరం పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించే ప్రయత్నం చేసినా స్పందన లేకపోవడంతో, రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి ఇంటిని సీజ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మందా సురేష్ (పీడీఎస్‌యూ), జమ్ము అశోక్ (ఏఐఎస్ఎఫ్), సీహెచ్ అజయ్ (బీఎస్ఎఫ్ఐ), బాబు (ఎంఎస్ఎఫ్) తదితరులు ఫిర్యాదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, పుస్తకాల నిల్వకు సంబంధించిన వాస్తవాలను వెలికితీస్తామని మండల విద్యాశాఖాధికారి వెల్లడించారు.

## ఏరియా లో తాడిచర్ల-2 బ్లాక్ సాధన విజయోత్సవ కార్యక్రమాలు

### పాల్గొన్న సింగరేణి డైరెక్టర్ పి పి కె. వెంకటేశ్వర్లు

**రుద్రంపూర్, జూలై 15 ప్రభాతవార్త:**



తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడం సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే-5 ఇంక్లైన్, ఆర్సీ హెచ్పి లో ప్రత్యేక కార్యక్రమాలు (బుదవారం ) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమ్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై ఉద్యోగు లను అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (పీ పీ) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తాడిచర్ల-2 బ్లాక్ సాధన సింగరేణి సంస్థ భవిష్యత్తుకు అత్యంత కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విజ యోత్స వం సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సంస్థ పురోగతికి ప్రతి ఉద్యోగి సమిష్టిగా కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించే దిశగా అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. విజయోత్స వ కార్యక్రమంలో అధి కారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని తాడిచర్ల-2 బ్లాక్ మైనింగ్ లీజు సాధన పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీఎం ఎం. షాలెమ్ రాజు మాట్లాడుతూ... తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ మైనింగ్ లీజు సాధనతో సింగరేణి సంస్థకు సుస్థిరమైన భవిష్యత్తు ఏర్పడిందన్నారు. సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం, కొత్త బొగ్గు గనుల సాధన, ఉత్పత్తి వ్యయ నియంత్రణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సంస్థ పురోగతికి కట్టుబడి ఉందని ఉద్యోగులకు వివరించారు. ఈ కార్య క్రమంలో వికేసీఎం ప్రాజెక్ట ఆఫీసర్ ఎంవి. నరసింహరావు, ఎస్వోటు జీఎం ఎం.గోవిందరావు, పర్స నల్ మేనేజర్ ఎల్.తిరుపతి, పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, పీవీకే5 మేనేజర్ రవి కిరణ్, ఏరియా ఇంజినీర్ వి రామకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, పీవీకే వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, ఇంచార్జ్ ఆర్సి హెచ్పి యశస్వి, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ భూక్యా రమేశ్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ చిలక రాజయ్య, గని అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలుడు బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

**ముదిగొండ ప్రభాతవార్త, జూలై 15:** ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలడంతో జరిగిన అగ్నిప్రమాదంలో యేసు శంకరబాబు నివాసం పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని బట్టలు, వంట సామగ్రి, టెలివిజన్, ఆహార పదార్థాలు సహా గృహోపకరణాలన్నీ అగ్నికి ఆహుతై బాధిత కుటుంబానికి భారీ ఆస్తి నష్టం సంభవించింది. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వల్లభి భక్త రామదాసు స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో రూ.25,000 నగదు సహాయంతో పాటు బియ్యాన్ని సమితి చైర్మన్ పోట్ల వెంకట ప్రసాద్ రావు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సభ్యులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ధనమూర్తి, బిచ్చాల కొండా విజయభాస్కర్, ఏనుగుల రమేష్, ఉపసర్పంచ్ ఏనుగుల బాబురావు, ఏనుగుల వెంకటేశ్వర్లు, గురవయ్య, జెట్టి కృష్ణ, నాగారపు పిచ్చయ్య, బెల్లంకొండ వెంకన్న, బెల్లంకొండ వీరస్వామి, అల్లిక గోపాలరావు, కానుగు నరేష్, చేకూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# 19వ రోజుకు చేరిన నిరసనలు

**పాల్వంచ టౌన్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపిఎస్)లోని యాష్ ప్లాంట్, కోల్ ప్లాంట్ విభాగాలను ప్రైవేటీకరించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ 19వ రోజు బుధవారం కేటీపీఎస్7వ దశలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో పెద్ద ఎత్తున ఉద్యోగులు నినాదాలు చేసి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిసన్లు పాల్గొని ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల సామర్థ్యం, భద్రత మరియు ప్రజా ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన, విశ్వసనీయమైన, నిరంతరాయ విద్యుత్ సేవలను అందించాలంటే ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఏహెచ్పి, సిహెచ్పి విభాగాల




ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఉద్యోగుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు, రాష్ట్ర విద్యుత్ రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఎస్పిఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్, జేఏసీ నాయకులు ఉమామహేశ్వర రావు, బ్రహ్మాజీ, మధుబాబు, మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు సీతారామి రెడ్డి, తిరుపతి, వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, సంపత్, చంద్ర కళాధర్, భాగ్యరాజు, పావని, లక్ష్మి, రిజ్వానా, వాహిని పాల్గొన్నారు.

# వంట గ్యాస్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

### .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు



**.పాల్వంచ టౌన్,జూలై 15 (ప్రభాత వార్త):** వంట గ్యాస్ వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని నవభారత్ హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు వంట గ్యాస్ సురక్షిత వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ఇంటికి వచ్చిన వెంటనే సీల్, ఎక్స్‌పైరీ తేదీ, లీకేజీలు ఉన్నాయా లేదా అనే విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. గ్యాస్ లీకేజీ లేదా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌పీసీఎల్, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు ప్రతి గ్యాస్ వినియోగదారుడు తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేయాలని తెలిపారు. ఈకేవైసీ పూర్తి చేసిన అర్హులైన వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే గ్యాస్ సిలిండర్ పొందవచ్చన్నారు. ఇంటికి వచ్చే డెలివరీ సిబ్బందికి సహకరించి ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. 2022కు ముందు గ్యాస్ కనెక్షన్ పొందిన వినియోగ దారులు ఐదేళ్లు దాటిన సురక్ష పైపులను తప్పనిసరిగా మార్చుకోవాలని సూచించారు. పైపు మార్పుతో పాటు హెచ్‌పీసీఎల్ ప్యాకేజీలో వివరాలు నవీకరించబడతాయని చెప్పారు. ఇంటికి వచ్చే మెకానిక్‌లు వంటగదిలో గాలి, వెలుతురు, రెగ్యులేటర్, స్టౌ, సురక్ష పైపు పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు అందిస్తారని తెలిపారు. తనిఖీకి రూ.236, కొత్త సురక్ష పైపు అమర్చడానికి రూ.190 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. గ్యాస్ సంస్థ సిబ్బంది సూచించిన భద్రతా ప్రమాణాలు పాటించిన వినియోగదారులకు, అనుకోని గ్యాస్ ప్రమాదాలు సంభవిస్తే హెచ్‌పీసీఎల్ నిబంధనల ప్రకారం బీమా సౌకర్యం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈకేవైసీ చేయించుకోని వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశమున్నదని, ప్రమాదాల విషయంలో సంస్థ బాధ్యత వహించదని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్‌పీ గ్యాస్ సిబ్బంది రాజులపూడి రజిత, నరేష్, డెలివరీ సిబ్బంది సత్యనారాయణ, రాజేష్, దుర్గారావు, చెన్నారావు, వినాయకరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.శంకర్, నాగేశ్వరరావు, గోపాలకృష్ణ, లక్ష్మీ నారాయణ, రవీంద్రబాబు, అనురాధ, అంజనాదేవి, సుమతి, తిరుమలరాణి, సంతోష్‌కుమార్, అరవింద్‌కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 15:** సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ కోరారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సర్ ప్రక్రియపై బిఎల్వోలు, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియను తమ వంతు బాధ్యతగా వేగవంతం చేయడంతో పాటు అర్హులైన ఓటర్లు అందరి నుంచి దరఖాస్తులను స్వీకరించి మ్యాపింగ్ చేయాలని సూచించారు. సర్ ప్రక్రియ అంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కనుసన్నల్లో నడుస్తుందని అన్నారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలలో ఇతర పార్టీలకు చెందిన ఓట్లను తొలగించాలని బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరించి సర్ కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. బీఎల్వోలు, బీఎల్ఎలు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తమై త్వరితగతిన ఓటర్ల నుంచి ఫారాలను స్వీకరించి ఆన్లైన్ చేయాలని, అవసరమైతే అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఓటర్లు అందరు ఫారాలను పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, ఏఎస్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు.

### డివైడర్ మూసివేతతో రోడ్డు భద్రతకు ప్రాధాన్యం

**. పాల్వంచ టౌన్,జూలై 15 (ప్రభాత వార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాథపురంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం సమీపంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ప్రమాదాలకు కారణమవుతున్న డివైడర్ లోని అనధికారిక మార్గాన్ని మూసివేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఆలయం వద్ద డివైడర్‌ను తొలగించి వాహనాలు యూటర్న్‌లు తీసుకోవడం వల్ల ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీకొనే ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ డివైడర్‌ను తిరిగి మూసివేసి, వాహనాలు నిర్ణీత యూటర్న్‌ల ద్వారానే ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పోలీసుల చర్యను స్థానిక ప్రజలు, వాహనదారులు స్వాగతించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే వాహన దారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# ఘనంగా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 15:**



మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రెండవ వర్ధంతి సభను బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అని కొనియాడారు. సమాజ మార్పు కోసం పని చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని గిరిజన గ్రామాలు తిరుగుతూ గిరిజనులను ఏకంచేసి భూ పోరాటాలు నడిపిన వ్యక్తి అని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని, స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని కోవిడ్ సందర్భంగా ఢిల్లీ సరిహద్దుల్లో జరుగుతున్న పోరాటానికి తన వంతు కర్తవ్యంగా ఆ పోరాటంలో పాలుపంచుకున్న చంద్రశేఖర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామన్నారు. ఆయన చూపిన బాటలో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల వీరభద్రం, తోటకూర నరేష్, నాగ్యా, దశరథ్, సరోజ, సుజాత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు జాబితా సవరణలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ బిఎల్ఎలు

**అన్నపురెడ్డిపల్లి, జూలై 15, ప్రభాతవార్త:**



ప్రభుత్వం చేపట్టించిన ఓటర్లు జాబితా ప్రక్షాళన కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలోని బుతులెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్లు జాబితా సవరణలో బూతులెవల్ ఆఫీసర్లు(బిఎల్ఓ)లు ఇంటింటిని సందర్శించి. ఓటర్లను పరిశీలించి. పేర్లు, వయస్సు , చిరునామా వివరాలను సరిచేసి. అనర్హులైన ఓటర్లను జాబితా నుండి తోలగించి. కొత్త ఓటర్లను చేర్చు ప్రక్రియ విధానంతో... ఖచ్చితత్వంతో... పారదర్శకంగా రుపొందించదల్చిన ఓటర్లు జాబితా ప్రక్రియను స్థానిక బూతులెవల్ ఏజెంట్లు(బిఎల్ఏ)లు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ లాకవత్ లక్ష్మి. ఉపసర్పంచ్ మరగాని అశోక్. బిఎల్ఎలు పెద్దగాండ్ల పుల్లారావు. చల్లా రాంబాబు. పానుగంటి రాఘవులు. భారత రాంబాబు. మడు సూర్యం. ఇనపనూరి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మధిర ఎరుపాలెం మండలాల్లో**

**ఎంపీ రఘురాం రెడ్డి సుడిగాలి పర్యటన**

**రూ59 లక్షల అభివృద్ధి పనులను**

**ప్రారంభించిన ఎంపీ**



**మధిరఎర్రుపాలెం జూలై 15 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల లో మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధి పరవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మధిర ఎరుపాలెం మండలాల్లో ఎంపీ లార్డ్స్ నిధులు 59 లక్షల తో గ్రామాలలో నిర్మాణం పూర్తిచేసిన రహదారులు ఇతర అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకల ఇబ్బందులను శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో, మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.59 లక్షలతో నూతనంగా నిర్మించిన 14 సీసీ రోడ్లను మంజూరు చేసి ఇప్పుడు ప్రారంభించుకోవడం జరి గిందన్నారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నానని, రాబోయే రోజుల్లో కూడా అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు. మాటూరు నుండి 8 గ్రామాల్లో ఎంపీ పర్యటన .. మధిర మండలం మాటూరు గ్రామం నుండి ప్రారంభమైన ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన, ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం రేమిడిచర్ల గ్రామాల్లో కొనసాగింది. తక్కెళ్ళపాడు గ్రామంలో ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో.. : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, ఐలూరి వెంకటేశ్వర్రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు పారుపల్లి విజయ్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, అంకిరెడ్డి, సర్పంచులు ముక్కెర రామకృష్ణారెడ్డి, అప్పారావు, నండ్రు అశ్విని, బలుసుపాటి జయరావు, కోపెలవాయి సత్యనారాయణ రాజు, సోమా రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియాలో పోలీసుల విస్తృత తనిఖీలు

**ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల సేకరణ**

**- అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణే లక్ష్యం**





**ముదిగొండ ప్రభాతవార్త, జూలై 15:** ఖమ్మం జిల్లా పోలీసు కమిషనర్, రూరల్ సబ్ డివిజన్ ఏసీపీ ఆదేశాల మేరకు బుధవారం ముదిగొండ మండల పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న కార్మికులు, వ్యక్తుల వివరాలను సేకరించడంతో పాటు అనుమానితుల గుర్తింపు కార్డులు (ఐడీ కార్డులు) పరిశీలించి వారి వివరాలను నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ముదిగొండ ఇన్స్పెక్టర్ ఓ. మురళి ఆధ్వర్యంలో ఎస్సై అశోక్, ఏఎస్సై ఖాలిక్, హెడ్ కానిస్టేబుల్ మదార్ సాహెబ్, పోలీసు కానిస్టేబుళ్లు శ్రీను, సాయిలు పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై సమాచార సేకరణ, చట్టవ్యతిరేక కార్య కలాపాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా , చలామణిని అడ్డుకోవడం, పారిశ్రామిక ప్రాంతాల్లో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడం ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. పోలీసులు పరిశ్రమల యాజ మాన్యాలకు అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## తొండల గోపవరంలో సిసి రోడ్లకు శంకుస్థాపన

మధిర జూలై 15 ప్రభాతవార్త



మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన రూ 21 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ భూమి పూజ చేశారు. మండల పరిధిలోని తొండల గోపవరం పంచాయతీ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 11 లక్షల రూపాయల సిసి రోడ్లు , తొర్లపాడు లో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు 10లక్షలు మంజూరు కాగా అట్టి పనులకు బుధవారం పనులను ప్రారం భించారు. పాల్గొని పూజా కార్యక్రమం చేసి పనులను ప్రారంభించినారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొండల గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలో రెండు వివో బిల్డింగులు సిసి రోడ్లు దాదాపు 20 లక్షలు నిధులు స్థానిక శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క గారు మంజూరు చేసినారని గత సంవత్సరంలో కూడా రూ.30 లక్షల రూపాయలు సిసి రోడ్ల కు మంజూరు చేయగా అట్టి రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అలాగే తొర్లపాడు నందు గల ప్రాథమిక పాఠశాల పూర్తి శిథిలావస్థ దశకు చేరుకున్నదని ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క విన్నవించగా నూతన బిల్డింగ్ మంజూరు చేయుటకు అధి కారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింద న్నారు. లక్షల రూపాయల నిధులతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం కు గ్రామపంచాయతీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ గ్రామ సర్పంచ్ షేక్ కృష్ణ సాహెబ్ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ సూర్యదేవర వెంకటేశ్వరరావు నారెట్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ వాసిరెడ్డి వెంకటరావు రామ పెద్దలు నల్లమల బాబూరావు వేల్పుల సత్యనారాయణ ఉప సర్పంచ్ సుంకర రామారావు వార్డ్ మెంబర్లు బొబ్బిళ్ళ వీర వెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ కాశి పోయిన అరుణ శేషు కుమార్ ఐలపోగు కృపావరం షేక్ బికారి సాహెబ్ మేడేపల్లి మాధవరావు నల్లమల భద్రరావు చేబ్రోలు వెంకటేష్ చేబ్రోలు రాము పుల్లూరు సైదమ్మ నల్లమల రామ్మోహన్రావు రొయ్యల మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా హెచ్పిసిఎల్ ఫౌండేషన్ డే వేడుకలు:

మధిర, జూలై15 ప్రభాతవార్త



మధిర పట్టణంలోని ప్రముఖ గ్యాస్ పంపిణీ సంస్థ శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ లో హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ 52వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ దోసపాటి కళ్యాణి సిబ్బంది కలిసి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ: దేశ ప్రగతిలో, కోట్లాది మంది ఇళ్లలో వెలుగులు నింపడంలో హెచ్పిసిఎల్ పాత్ర ఎంతో కీలకమైనది. గత 52 సంవత్స రాలుగా నాణ్యమైన సేవలను అందిస్తూ, వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్న సంస్థలో మేము భాగస్వాములు కావడం గర్వంగా ఉంది. మధిర పరిసర ప్రాంతాల వినియోగదారులకు ఎల్లప్పుడూ అత్యుత్తమమైన, సురక్షితమైన సేవలను అందించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

## ఎల్నినో నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

రైతుల తో అవగాహనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్ల

**మధిర జూలై 15 ప్రభాతవార్త** ఎల్నినో ప్రభావంతో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతాంగం ఆరుతడి పంటలను సాగు చేసేందుకు సమాయత్తం కావాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దనసరి పుల్లయ్య తెలిపారు. బుధవారం ఆయ న మధిర మండలంలోని వివిధ గ్రామాల్లో సందర్శించి రైతులకు పంటలపై ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. రైతులు ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా వానా కాలం సీజన్లో స్వల్పకాలిక తక్కువ నీటితో అధిక దిగుబడును ఇచ్చే పంట రకాలను ఎంచుకోవాలని సూచించడం జరిగింది. అలానే ప్రత్యా మ్నాయ పంటలైన పెసలు, మినుములు, కందులు, జొన్నలు ఇతర చిరుధాన్యాల పంటలు పండించాలని సూచించారు. ఈ సంవత్సరం భూగర్భ జలాలు అడుగంటి పోవడం జరుగుతుంది కాబట్టి ముందస్తు ప్రణాళికలో భాగంగా వరి మరియు మిర్చికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను వేయాలని సూచించడం జరిగింది. మండలంలో జూలైలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతున్న నేపథ్యంలో భూగర్భ జలమట్టం తగ్గుతుందని భూగర్భ జలాలు పెంచేలా రైతులు ఫార్మ్పాండ్స్ (పంట కుంటలు) ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకం ద్వారా 100 శాతం రాయితీపై అందిస్తుందని, ఈ ఫార్మ్ పాండ్స్(పంట కుంటలు) పథకాన్ని రైతులందరూ అధిక మొత్తంలో వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ వివిధ గ్రామాలు రైతులు పాల్గొన్నారు



# సింగరేణి భరోసా యాత్ర ఘనవిజయం

## ఎస్సీఎంకేఎస్-బీఎంఎస్ పై మరింత బాధ్యత

## కేంద్ర మంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు



**కొత్తగూడెం, జూలై 15 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ఉద్యోగ భద్రత, సంక్షేమం మరియు సంస్థ భవిష్యత్ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన "సింగరేణి భరోసా యాత్ర".. ఘనవిజయం సాధించడం పట్ల సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్సీఎంకేఎస్-బీఎంఎస్) హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ భరోసా యాత్రకు నాయకత్వం వహించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము. బిఎంఎస్ యూనియన్ విజ్ఞప్తుల మేరకు తాడిచెర్ల-II బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం, నైని బొగ్గు గనిలో ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన అనుమతులు కల్పించడం, అలాగే వీకే ఓసీ, గోలేటి ఓసీ, పూసపల్లి ఓసీ తదితర ప్రాజెక్టులకు సాంకేతిక అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టడం సింగరేణి అభివృద్ధికి బలమైన పునాది వేశాయి. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వ సంస్థలైన జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సింగరేణికి రావలసిన సుమారు రూ. 54,000 కోట్ల బకాయిల అంశాన్ని దేశ ప్రజల దృష్టికి తీసుకెళ్లి, సింగరేణి ఆర్థిక పరిస్థితులపై స్పష్టత కల్పిస్తూ కార్మికులకు భరోసా, విశ్వాసం కల్పించిన కేంద్ర మంత్రి కృషి అభినందనీయం. ఈ సందర్భంగా భరోసా యాత్రలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చంద్రరావు, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, డి.కె. అరుణ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు యాత్ర విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సింగరేణి కార్మికులు, అధికారులు, ప్రాంత ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. భరోసా యాత్రను విజయవంతం చేసిన వేలాది మంది సింగరేణి కార్మికులు, అధికారులు, కార్మిక కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేడు జరిగే మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**కొత్తగూడెం టౌన్, జూలై 15 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 16వ తేదీ గురువారం కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటించి, పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం) లో నిర్మించిన వంతెన నిర్మాణ పనులను బుధవారం కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లా డుతూ... మంత్రి పొంగులేటి సాయంత్రం 3 గంటలకు చంచుపల్లి మండలం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో పాల్గొని, కొత్తగూడెంలో పలు అభివృద్ధి పనులలో పాల్గొంటారన్నారు. సాయంత్రం 3.50 గంటలకు ప్రభాత్ నగర్ లో వంతెనకు ప్రారంభోత్సవం, సాయంత్రం 4.20 గంటలకు పాల్వంచ దమ్మపేట సెంటర్ లో రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సాయంత్రం 4.40 గంటలకు మంచికంటి నగర్ లోని, సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం, భూ భారతిపై సమీక్షా, రాత్రి 7.15 గంటలకు విద్యానగర్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు, అధికారులు పాల్గొంటా రన్నారు. కావునా ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, వై. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరానికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు

## రూ.లక్ష బాండ్ ఫోర్ఫీట్‌కు చర్యలు

**కొత్తగూడెం క్రైమ్, జూలై 15 ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ గతంలో కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం జిల్లా, యటపాక మండలం, చింతలగూడెం గ్రామానికి చెందిన తిన్నబోయిన రవి కుమార్, జేసీబీ యజమాని. ఇతను గతంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన కేసులో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ శ్రీ/శ్రీ/2026లో, పిడిపిపి చట్టం సెక్షన్ 3 కింద 14.05.2026న ఏ4 నిందితుడిగా ఉన్నాడు. ఇతని అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు, భవిష్యత్తులో ఇలాంటి కాగ్నిజబుల్ నేరాలకు పాల్పడకుండా ఉండేలా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని, కారణాలను తెలియజేసి, ఒక సంవత్సరం పాటు మంచి ప్రవర్తనతో ఉండేందుకు బైండోవర్ చేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. బైండోవర్ సమయంలో నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో రూ. లక్ష మొత్తాన్ని ప్రభుత్వానికి జప్తు చేసుకునే విధంగా బాండ్‌ను సమర్పించారు. అయితే బైండోవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ 18.05.2026న భద్రాచలం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ శ్రీ/శ్రీ/2026లో పీడీపీపీ చట్టం సెక్షన్ 3 కింద నమోదైన కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో, మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆదేశాలను ఉల్లంఘించినందుకు రూ. లక్ష విలువైన బాండ్‌ను ఫోర్ఫీట్ చేయడానికి అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## వ్యవసాయానికి సాగునీరు అందించడంలోనూ నిర్లక్ష్యం

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు




**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 15:** ఎన్నికల సమయములో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ల కాలం గడిచిపోయినా హామీల అమలులో చిత్తశుద్ధి లోపించిందని ఆరోపించారు. మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి అధ్యక్షతన బీఆర్ఎస్ బీఎల్ఎలు, సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మండలంలో జరుగుతున్న సర్ ప్రక్రియ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ బీఎల్ఎలు, ముఖ్య నాయకులు గ్రామాల్లోని ఓటర్లను కలిసి అర్హులైన ఓటర్ల ఫారాలను పూర్తి చేసి బీఎల్వోలకు అందించి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ 100 కోట్లతో సీతారామ పేరుతో దొంగ కెనాల్ను నిర్మించి గోదావరి జలాలను సత్తుపల్లిలో కొద్దిగా ఇచ్చి ఆంధ్ర సరిహద్దు ప్రాంతానికి తరలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కరువు వచ్చే అవకాశం ఉండడంతో కరువును ఎదుర్కొనే అంశాలపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సలహాలను పట్టించుకోకుండా తమపై సీఎం, కొందరు మంత్రులు విషం కక్కుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. అయినప్పటికీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఆ అవమానాలను ప్రజలు, రైతులు, తెలంగాణ సమాజం కోసం వాటన్నింటినీ భరిస్తున్నారని తెలిపారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ ఆర్జేసీ కృష్ణ, జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, కట్టా కృష్ణార్జునరావు, చిట్టిబాబు, దుద్దుకూరి నాగేశ్వరరావు, యదళ్లపల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవచేసే అవకాశం రావడం ఎంతో అదృష్టం

## సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం టౌన్, జూలై 15 ప్రభాతవార్త:** దివ్యాంగులకు సేవచేసే అవకాశం జీవితం లో మహాద్భాగ్యం అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వశిక్షా భియాన్, అలింకో ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ... దివ్యాంగులకు మనం చేసే సేవ చాలా తక్కువ అని, వారి చేయూతకు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భం గా పంపిణీ చేస్తున్న ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... దైవసమానులైన దివ్యాంగులకు ఉచితంగా ప్రభుత్వం మరియు అలింకో అందిస్తున్న ఈ సేవలను మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ ఆకాంక్ష, కొత్తగూడెం చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల మండల్ విద్యా శాఖాధికారులు, ఐఈఆర్పి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి అధ్యక్షత వహించగా, ఐఈఆర్పి శ్రీరామ్ కార్యక్రమానికి సారధ్యం వహించారు.

# పాల్వంచలో ఈ నెల 18,19 తేదీల్లో టీజీఎస్ రాష్ట్ర మహాసభలు



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 15:** గిరిజన హక్కుల రక్షణ కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందని తెలంగాణ గిరిజన సమాఖ్య (టీజీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ అన్నారు. పాల్వంచలో ఈ నెల 18,19 తేదీల్లో తెలంగాణ గిరిజన సమాఖ్య మూడవ రాష్ట్ర మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, వారు సాగిస్తున్న పోరాటాలు తదితర కీలక అంశాలపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. గిరిజన సమాజం అంతా ఏకమై రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను వేగవంతం చేయాలని, సభలను విజయవంతం చేయడానికి శ్రేణులంతా కదలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, భద్రు, వెంకటేశ్వర్లు, భూక్యా నరేష్, బాదావత్ సురేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మణుగూరు వాగుల్లో చెత్త....!

వర్షాలొస్తే పరిస్థితి దారుణం

నిధులు ఖర్చవుతున్నా మారని మురుగు వైనం

కంపుకొడుతున్న డ్రైనేజీలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కలెక్టర్‌కు ప్రజల విజ్ఞప్తి



**మణుగూరు, ప్రభాత వార్త, జూలై 15:**

మణుగూరు పట్టణంలోని వాగులు, డ్రైనేజీల దుస్థితిపై స్థానిక ప్రజలు, ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . పట్టణంలో ఎటు చూసినా వాగులు చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో, ఈ చెత్త కారణంగా నీరు నిలిచిపోయి పట్టణం మునిగిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యం గా వాగుల శుభ్రతకు, వాటి వెడల్పు పనులకు భారీగా నిధులు ఖర్చు పెట్టామని అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పైసా ప్రయోజనం కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మణుగూరు మున్సిపాలిటీలో వాగుల పూడికతీత, వెడల్పు పనుల పేరిట గతంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు కాగితాల్లో చూపిస్తున్నా, ఆచరణలో మాత్రం పనులు అరకొరగానే సాగాయని విపక్షాలు మొత్తుకుంటున్నాయి. మున్సిపల్ అధికారులు అసలు ఈ సమస్యను పట్టించుకున్న పాపాన పోవడం లేదని, ప్రజల ఆరోగ్యంపై వారికి పట్టింపు లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం వాగులే కాకుండా, పట్టణంలోని ప్రతి డ్రైనేజీ అత్యంత దారుణమైన పరిస్థితికి చేరుకుంది. ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోయి తీవ్రమైన కంపు వాసన వస్తోందని, దీంతో ఇళ్లల్లో నివసించడం కూడా నరకంగా మారిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ మురుగునీటి వల్ల దోమలు పెరిగిపోయి, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలి**

మణుగూరు పట్టణ మున్సిపల్ అధికారుల నిరక్ష్ యం పరాకాష్టకు చేరింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని వాగులను, డ్రైనేజీలను తక్షణమే శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి, వర్షాలు పడకముందేయుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఏఓ

నాణ్యత పరీక్షల కోసం వివిధ నమూనాల సేకరణ

ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు

రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలి

ఏఓ మహేష్ చంద్ర చటర్జీ

**అశ్వాపురం, ప్రభాతవార్త జూలై 15:**అశ్వాపురం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలపై బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎన్. మహేష్ చంద్ర చటర్జీ, వ్యవసాయ విస్తరణాధికారి కె. ప్రశాంత్ కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దుకాణాల్లోని ఎరువుల నిల్వలను, విక్రయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనల ప్రకారం వివిధ రకాల ఎరువుల నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను నాణ్యత విశ్లేషణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ల్యాబొరేటరీకి పంపించినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల సందర్భంగా దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ పత్రాలను అధికారులు క్రాస్ చెక్ చేశారు. ఎరువుల విక్రయదారులు ప్రతి ఒక్కరూ తమ స్టాక్ మరియు సేల్స్ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి ఎన్. మహేష్ చంద్ర చటర్జీ ఆదేశించారు.



రైతులకు ఎరువులను విక్రయించే సమయంలో ఎటువంటి అలసత్వం వహించకుండా తప్పనిసరిగా నగదు రశీదులను జారీ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు విక్రయించినా సహించేది లేదని విక్రయదారులను అధికారులు హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న నకిలీ, సబ్‌స్టాండర్డ్ ఎరువులను విక్రయించినా, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినా ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్1985 మరియు సంబంధిత చట్టాల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే డీలర్ లైసెన్సులను రద్దు చేస్తామని ఘాటుగా హెచ్చరించారు.ఎరువుల కొనుగోలు విషయంలో రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ విస్తరణాధికారి కె. ప్రశాంత్ సూచించారు. వ్యాపారులు బిల్లులు ఇవ్వకపోతే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు ఏ రకమైన ఎరువులు కొనుగోలు చేసినా సరే, కొనుగోలు చేసిన సమయంలో విక్రయదారుల నుండి తప్పనిసరిగా అధికారిక బిల్లును అడిగి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు స్థానిక విక్రయదారులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువుకు సీతారామ ప్రాజెక్ట్ సాగునీరందించాలి

ఇరిగేషన్ ఈఈకి అఖిలపక్ష రైతుల వినతి

**అశ్వాపురం,ప్రభాతవార్త జూలై 15:**

అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని వరి నారుమళ్లను కాపాడేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా తక్షణమే సాగునీరు అందించాలని కోరుతూ మండల అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సీతారామ ప్రాజెక్ట్ ఇరిగేషన్ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, అశ్వాపురం మండలం తుమ్మలచెరువు ఆయకట్టు కింద సుమారు 10 వేల ఎకరాలలో రైతులు నమ్మకంతో వరి సాగు చేపట్టారని తెలిపారు. అయితే, ప్రస్తుతం సాగునీటి వనరులు లేకపోవడం, ఎల్ నినో ప్రభావంతో తీవ్రమైన కరవు పరిస్థితులు నెలకొనడం వల్ల చెరువుల్లోకి చుక్క నీరు కూడా చేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు లేకపోవడంతో ప్రస్తుతం రైతులు వేసిన వరి నారుమళ్లు నిలువునా ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ మొదటి ఫేస్ పంప్ హౌస్ నిర్మాణం కోసం అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు పరిధిలోని రైతులు తమ విలువైన సాగు భూములను త్యాగం చేశారని, కానీ నేడు తమ పంటలకే నీరు అందకపోవడం అన్యాయమని రైతులు పేర్కొన్నారు. భద్రాద్రి జిల్లా అశ్వాపురం మండలంలోని



మారెళ్ళపాడు ప్రాజెక్టు నుంచి తుమ్మలచెరువుకు తక్షణమే సాగునీరు విడుదల చేసి ఎండిపోతున్న వరి నారుమళ్లను కాపాడాలని ఈ సందర్భంగా రైతులు అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా, అశ్వాపురం మండల ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ముందుగా స్థానిక మండలంలోని అన్ని చెరువులను పూర్తిగా నింపిన తర్వాతే, మిగిలిన నీటిని ఇతర జిల్లాలకు తీసుకుపోవాలని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు స్పష్టం చేశారు. రైతుల సమస్యల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ అధికారులు త్వరితగతిన స్పందించి సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని రైతులు, వివిధ పార్టీల అఖిలపక్ష నాయకులు మరియు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు మణుగూరుకు నలుగురు మంత్రుల రాక

మంత్రుల పర్యటన జయప్రదం చేయాలి

పినపాక ఎమ్మెల్యే పాయం.

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, అశ్వాపురం మండలాల్లో



పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా అశ్వాపురం మండలంలోని ప్రతిష్టాత్మక సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు, సీతమ్మ బ్యారేజి పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ పర్యటనను పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం కోరారు.




# పినపాక ఏజెన్సీలో ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15:**



పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్ సీ ), కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల (సీ హెచ్‌సీ) అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించారు. ఆయన బుధవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, బూర్గంపాడు సీహెచ్ సీ సహా పలు పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక వసతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## భూక్య రవికుమార్ మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15:**



ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ అకాల మృతి పట్ల మణుగూరు బార్ అసోసియేషన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. బుధవారం మణుగూరు కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై, రవికుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షి స్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మండల రైతాంగానికి మంత్రుల పర్యటన స్పష్టతనివ్వాలి

బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 15:**



అశ్వాపురం మండలంలోని సీతారామ ప్రాజెక్ట్ పరిశీలనకు వస్తున్న రాష్ట్ర మంత్రుల పర్యటన అశ్వాపురం మండల రైతాంగానికి ఒక స్పష్టత నివ్వాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అన్నారు.బుధవారం అశ్వాపురం లో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కోసం మండలంలోని రైతులు ప్రాంతంలో తమ విలువైన భూములు త్యాగం చేశారని,నేడు ఏలినినో ప్రభావంతో కరువు ప్రబలుతుందని,వర్షాలు కురవకుండా తీవ్రమైన ఆవేదన పడుతున్న రైతులకు ఈ పర్యటనలో రాష్ట్ర మంత్రులు ఒక భరోసా కల్పించాలని ఆయన అన్నారు. వివరాలు తెలుసుకొని వెళ్లకుండా ఈ ప్రాంత రైతులకు వరాలు కల్పించాలని, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానికంగా ఉన్న రైతాంగానికి యుద్ధ ప్రాతిపదికన మారెళ్ళ పాడు ద్వారా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయాలని, అలాగే మండలంలోని కాకతీయుల కాలం నాడు నిర్మించిన తుమ్మలచెరువుకు అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు వెను వెంటనే మంజూరు చేయాలని,అశ్వాపురం మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి కోరారు.

# ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంపై ఆరోపణలు తక్షణమే పరిష్కరించాలి

## : ఆదివాసీ సంక్షేమ పరిషత్.



**గుండాల జూలై 15 ప్రభాతవార్త :** భద్రాచలం ప్రాజెక్టు అధికారి, ఆర్ సి ఓ పై గురుకులం విభాగం లో అధికంగా ఆదివాసీ ఉద్యోగులు ఉన్నారు అనే అక్కసుతో ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ నంగారబేరి నాయకులు చేస్తున్న ఆరోపణలు కారణంగా ఆదివాసీ ఉద్యోగులు మరియు ఐ టి డి ఏ సిబ్బందిని మానసికంగా వేదిస్తూ సరైన ఆధారాలు లేకుండా వారి ఉద్యోగ జీవితాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య మాట్లాడుతూ ఏజెన్సీ విద్య, ఉపాధి, సంస్కృతి. కి రక్షణ గోడగా నిలబడిన ప్రాజెక్టు అధికారి పి ఓ పైన నిందలు వేయడం సరైంది కాదు.... తక్షణమే భద్రాద్రి జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ నంగారాబేరి భద్రాద్రి జిల్లా నాయకులను జిల్లా అధికార్లు విచారణ చేసి నిజ నిర్ధారణ చేసి తక్షణం ఆ అధికార్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.... లేని యెడల నిత్యం ఐటీడీఏ అధికార్ల పైన ఇటువంటి అర్ధరహిత పిర్యాదులతో ఉద్యోగులు మనోవేదనకు గురి అవ్వాల్సి వస్తుందని.. పది ఇరువై వేలకు గురుకులం సీట్లు అమ్ము కుంటు న్నారు. ఎక్కడో లంచాలు తీసు కుంటున్నారు ఇలా ఇష్ట రాజ్యాంగ నిందలు వేస్తూ పిఓ వాటికి సపోర్ట్ చేస్తున్నారు అనడం చాలా విచారకరం ఆరోపణ చేసే నాయకులు.... నాయ కులకు సమాచారం ఇచ్చే మేధావులు దగ్గర నుండి భద్రాద్రి జిల్లా అధికార్లు పూర్తి సమాచారం రాబట్టి దోషులను కఠినంగా శిక్షించాలి లేనియడల ఉద్యోగుల భవిష్యత్ ఒక్కటే కాదు విద్యార్థుల భవిష్యత్ మీద కూడా ప్రభావం చూపుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఐ టి డి ఏ భద్రాచలం మీద పూర్తి విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ భావిస్తుందని అన్నారు. తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# 22వ వార్డులో సర్ ప్రక్రియ క్లైమాక్స్‌కు ఇంటింటికీ చేరిన అవగాహన

## కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం చేసిన కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ ఇల్లందు



**అర్బన్, జూలై 15, ప్రభాతవార్త:** పట్టణంలోని 22వ వార్డులో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి వార్డులోని పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించిన కౌన్సిలర్ శివకిరణ్ ఓటర్లకు ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని ఎలా నింపాలో వివరించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాల్సిన వారు, పేరు లేదా చిరునామాలో మార్పులు చేయించుకోవాల్సిన వారు, ఓటరు వివ రాల్లోని తప్పులను సరిచేయించుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. "ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమే" ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనది. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోవద్దు. ముఖ్యంగా కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు, పేరు లేదా చిరునామాలో తప్పులున్న వారు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఫారం నింపాలి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు పొట్ల శీను, కోలాపురి ఝాన్సీ, ఆలేటి చిన్ని, బూత్ కమిటీ సభ్యులు, సూపర్వైజర్ బాలరాజు, బీఎల్‌వోలు అజ్మీర సక్కుబాయి, వార్డు అధికారి రజిని, ఆర్పీ మమత, బీఎల్ఏలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## రెండో వర్ధంతి సభలో ప్రజాపంథా నేతల పిలుపు




**ఇల్లందు అర్బన్, జూలై 15, ప్రభాతవార్త :** రైతాంగ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన అమరుడు రాయల చంద్రశేఖర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు పిలుపు నిచ్చారు.రాయల చంద్రశేఖర్ రెండో వర్ధంతి సందర్భంగా ఇల్లందులోని ఎల్లన్న విజ్ఞాన భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో రాష్ట్ర నాయకులు పాయం చిన్న చంద్రన్న, చండ్ర అరుణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదన్నారు. రైతాంగ హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు రాయల చంద్రశేఖర్ అని కొనియాడారు. అఖిల భారత రైతాంగ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతుల ఉద్యమంలో పాల్గొని మూడు వ్యవసాయ చట్టాల రద్దు వరకు పోరాటాన్ని కొనసాగించారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ అనంతరం సీపీఐ(ఎంఎల్) పిలుపుతో ఉద్యమాల్లోకి వచ్చిన చంద్రశేఖర్ రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర నాయకుడిగా, అనంతరం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా పనిచేసి రైతాంగ ఉద్యమానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన మరణం రైతు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. జూలై 16న ఖమ్మంలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఎదలపల్లి సావిత్రి, కె. పృథ్వి, అజ్మీర బిచ్చ, గుమ్మడి సందీప్, షేక్ యాకుబ్ పాషా, బానోత్ రాంసింగ్, పాయం వెంకన్న, శ్రీరామ్ కోటయ్య, బుర్ర రాములు, మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, మాజీ సర్పంచ్ ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

# 20న ఇల్లందు ఏరియాలో 9 అద్దె వాహనాల టెండర్ల డ్రా

## దరఖాస్తుదారులు హాజరుకావాలని ఏరియా జీఎం వీ. కృష్ణయ్య విజ్ఞప్తి

**ఇల్లందు అర్బన్, జూలై 15, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇల్లందు ఏరియాలో వివిధ గనులు, విభాగాల అవసరాల కోసం ఆహ్వానించిన 9 అద్దె వాహనాల టెండర్ల డ్రా కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య తెలిపారు. ఇల్లందు ఏరియాలోని క్వాలిటీ విభాగం, కోయగూడెం ఓపెన్‌కాస్ట్, జేకే ఓపెన్‌కాస్ట్, సర్వే, ఈ అండ్ ఎం తదితర విభాగాల అవసరాల కోసం మొత్తం 9 అద్దె వాహనాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానించారు. నిర్ణీత గడువులో అందిన దరఖాస్తుల పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం పారదర్శకంగా డ్రా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. టెండర్ల డ్రా కార్యక్రమాన్ని సంబంధిత దరఖాస్తుదారులు ప్రత్యక్షంగా వీక్షించవచ్చని, మొత్తం ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, సంస్థ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతుందని తెలిపారు. అందువల్ల సంబంధిత టెండర్ దరఖాస్తుదారులందరూ ఈనెల 20వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగే డ్రా కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# తాడిచర్ల2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమం ఎఐటియుసి దే

## రాజకీయాలే సింగరేణిని కుంగదీశాయి!..
## ఓట్ల కోసం యాత్రలు. సింగరేణి కోసం ఒక్క అడుగు లేదు?..
## పనిముట్లు కొనలేని స్థితికి సింగరేణిని నెట్టింది, ఈ రాజకీయ నాయకులే కదా?..
## భరోసా, బాయి బాటలా యాత్రలా.?
## మరి సింగరేణికి భరోసా ఎక్క?



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కోయగూడెం ఓసి లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్ అధ్యక్షతన ఫిట్ మీటింగ్ నిర్వహించి ఈ సమావేశంలో వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పాల్గొని మాట్లాడుతూ తాడిచర్ల2 బొగ్గు బ్లాక్ కోసం తొలి ఉద్యమం చేసింది ఎఐటియుసి అని 2012లో అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి అప్పటి ప్రభుత్వం తొ కొట్లాడి సింగరేణి కి కేటాయించడం జరిగింది అని వారు గుర్తు చేశారు సింగరేణి కి బొగ్గు బ్లాకులు ఇవ్వకుండా కేంద్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రైవేటు కంపెనీలకు ప్రాధాన్యం ఇస్తు సింగరేణికి అన్యాయం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు 51 రాష్ట్రం 49 కేంద్ర వాటా ఉన్నా సింగరేణి ని ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు అని అన్నారు అన్ని బొగ్గు బ్లాకులు సింగరేణి కి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఈ నేపథ్యంలో 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఇప్పటికీ రెండు సార్లు చర్చలు జరిగాయని తెలిపారు ప్రధానంగా నూతన బొగ్గు బ్లాకులు ఏర్పాటు చేయాలని,12వ వేతన కమిటీ ని ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సింగరేణి కి చెల్లించాల్సిన 56 వేల కోట్ల రుపాయల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, పేరెక్స్ పై ఇంకంటాక్స్ సింగరేణి భరించాలని కార్మికుల నుంచి రికవరీ అయిన దానిని రీఅంబర్స్మెంట్ చేయాలని, మారు పేర్ల సమస్యను పరిష్కరించాలని, మెడికల్ బోర్డు కొన సాగించాలని, సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్స్ ను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని యాజమాన్యం ను డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆగస్టు నెలలో కలిసి వచ్చే సంఘాలతో సమ్మె చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఫిట్ కార్యదర్శి మాలోత్ హరిసింగ్, సహాయ కార్యదర్శులు బాలుకుమార్, షెక్ సర్వర్, జివి శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, అజ్మీరా కిషోర్, కరుణ శంకర్, అహ్మద్,వెంకట నర్సయ్య,వీనీత్ కుమార్, ఉమామహేశ్వరరావు, వినయ్ బాబు, ప్రైడిరాజు, ప్రణయ్ కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట టౌన్, జూలై 15 ప్రభాతవార్త:*

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల విద్యాశాఖఅధికారి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే జారె లబ్ధిదారులైన విద్యార్థులకు ట్రై సైకిళ్లు, హియరింగ్ ఎయిడ్స్ (శ్రవణ పరికరాలు) ,లెర్నింగ్ మెటీరియల్ లతోపాటు అవసరమైన సహాయక ఉపకరణాలను అందజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ˊనా రాజకీయ జీవితంలో ఆరోగ్యం, విద్య అనే అంశాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నానని, ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు నా జీవితకాలం కృషి చేస్తానని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఈ ఉపకరణాలను సద్వినియోగం చేసుకుని, తమ సామర్థ్యాలను మెరుగుపరచుకుని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలి అని అన్నారు. అలాగే, ఈ పరికరాలను పిల్లలు ఎలా ఉపయోగించాలో ఐఆర్పిలు ఎంతో ఓపికతో, బాధ్యతాయుతంగా వారికి వివరించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ సమ్మిళిత కో ఆర్డినేటర్ యస్కె సైదులు మాట్లాడుతే ప్రభుత్వం ద్వారా అలిమ్ కో సంస్థ సహకారంతో అశ్వారావుపేట యోజకవర్గంలో సుమారు రూ.5 లక్షలు విలువ చేసే ఉపకరణాలను అందిస్తున్నామని, అశ్వారావుపేట నియోజకవర్గంలో 53 మంది విద్యార్థులకు ఉపకరణాలు అవసరమని గుర్తించామని వారందరికి ఉపకరణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ప్రతీ మండలంలో భవిత కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ఎంపీడీవో కిషోర్, తహసీల్దార్ కిషోర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఐదు మండలాల ఐఇఆర్టిలు, స్పెషల్ ఎడ్యుకేటర్లు, సిఆర్పిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జూపల్లి

*అశ్వారావుపేట అర్బన్, జూలై 15 ప్రభావార్త:*

అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం సర్ 2026 ప్రత్యేక కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా సర్ దరఖాస్తు (ఫారం)ను నింపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా సర్ అప్లికేషన్ ఫారాలు తీసుకోని వారు స్థానిక ప్రజాప్రతినిధులు లేదా సంబంధిత బిఎలఓలను సంప్రదించి ఫారాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వార్డు కౌన్సిలర్లు జీలుగు రవి, మిండా హరిబాబు, నార్లపాటి మోనిక, నార్లపాటి దివాకర్, ఎస్.కె. నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

## ఎసఇ మహేందర్

*అశ్వారావుపేట రూరల్, జూలై 15 ప్రభాతవార్త:*

నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఎన్పిడిసిఎల్ ఎసఇ మహేందర్ పేర్కొన్నారు. బుధవారం అశ్వారావుపేటలో 33కెవి దమ్మపేట ఫీడర్ గుర్రాలచెరువులో ఫీడర్ కన్వర్టర్ ప్రారంభోత్సవ పనుల్లో ఆయన పాల్గొని పనులను కొబ్బరికాయ



కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగ సామర్థం పెంపుకు అనుగుణంగా సబ్ స్టేషన్ లు నిర్మాణం జరుగుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా 73 సబ్ స్టేషన్ లు ఈ ఏడాదిన్నర కాలంలో మరో 23 సబ్ స్టేషన్ లు మంజూరు కాబడ్డాయాన్నరు. నాలుగు సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి కాగా 10 సబ్ స్టేషన్ లు వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని వివరించారు. వీటితో పాటు 56 ట్రాన్స్ ఫా!!ర్మర్ లు సామర్థం పెంపు, గడిచిన 2 సంవత్సరాల లో 14 వేల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు, దట్టమైన అటవీ ప్రాంతంలో, పామాయిల్, జామాయిల్, సుబాబుల్ సాగు చేసే వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా మొదటి ఫేజ్ లో 33 కేవీ సబ్ స్టేషన్ లు పరిధిలోని 39 ఫీడర్ ల్లో 60 కిలోమీటర్ల దూరం ఇన్సులేటెడ్ కవర్డ్ కండక్టర్స్ ఏర్పాటు జరిగాయన్నారు. విద్యుత్ సిబ్బంది కొరత ను అధిగమించి అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడానికి 6 సభ్యులు తో కూడిన 9 ఈఆర్టీ బృందాలు ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నందయ్య, ఏడీఈ వెంకటరత్నం, ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు:ఎసఐ

*అశ్వారావుపేట అర్బన్, జూలై 15 ప్రభాతవార్త:*

చట్టవిరుద్ధంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎసఐ యయాతి రాజు పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు, చెల్లుబాటు అయ్యే రవాణా పత్రాలు



లేకుండా లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ఇసుకను తరలించడం చట్టవిరుద్ధమన్నారు. ఇటువంటి అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత, గనులు, ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ చట్టంతో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎపి నుండి తెలంగాణలోకి అక్రమంగా ఇసుక రవాణా చేసే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, నిర్వాహకులు, ఈ అక్రమ కార్యకలాపాలకు సహకరించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జూలై 15 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి నియోజ కవర్గ పరిధిలోని ఐదు మండలాల (అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ముల్కలపల్లి) నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు తమ గ్రామాలలోని సమస్యలు, వ్యక్తిగత ఇబ్బందులపై రాసుకున్న దరఖాస్తులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వయంగా స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను ఓపికగా అడిగి తెలుసుకున్న ఆయన, తక్షణమే పరిష్కారమయ్యే పలు సమస్యలను దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపిస్తూ, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.






# సమస్యలపై సమావేశం

*దమ్మపేట రూరల్ జిల్లా 15 ప్రభాతవార్త :*

చిన్న గొల్లగూడెం గ్రామంలోని సమస్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం మల్లయ్య నివాసంలో



సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పలు సమస్యలపై చర్చించారు. గ్రామంలోని అనారోగ్య పరిస్థితులపై చికిత్స తీసుకుంటున్న వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల నాయకులు గుర్రం మల్లయ్య, చిన్న శెట్టి గోపి, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చుల శివ, ఆరు ముళ్ళ పవన్ కుమార్, కౌలూరి రాము, యాట్ల శివ, మంగారావు, పూచి గోపి, మేడి ముక్తేశ్వరావు, లక్ష్ మణ్, సాయి,సంఘం అప్పారావు, సంఘసాని రాంబాబు, తోట పుల్లేష్, కార్యకర్తల గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతిని బంధువులకు భోజన ఏర్పాట్లు

*దమ్మపేట రూరల్ జూలై 15 ప్రభాతవార్త :*

మందలపల్లికి చెందిన వి.ఆర్.ఏ మన్మధరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందారు. కాగా బుధవారం ఆయన స్వగ్రామంలో దహన సంస్కారాలు జరిపే సందర్భంలో



మానవతా దృక్పథంతో స్థానిక గౌతమ్ బుద్ద స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ,బంధువులకు భోజన వసతులు ఏర్పాటు చేసి వ రా న ˊ వ తా ్వ ని ్న చాటుకున్నారు. అనాదలకు , నిరు పేదలకు ఈ విధమైన ఏర్పాట్లు ,దహన సంస్కారాలు చేస్తున్న గౌతమ బుద్ద సేవా సంస్థ కు చెందిన సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాలడుగుల అబ్బులు , షేక్ అజీమ్ , రొయ్యల కుమార్ ,గ్రామ పెద్దలు దేవరపల్లి అజయ్ కుమార్ ,చీర్నేని వెంకయ్య ,దారా విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామ ఉపాధ్యాయుడా..?వీధి రౌడీనా..?

**బీసీ గురుకులంలో దారుణం..!**

**మైనర్ విద్యార్థి"ని చితకబాదిన వ్యాయామ ఉపాధ్యాయుడు..**

**ఏమీ తెలియనట్టు ప్రిన్సిపాల్ బుకాయింపు..**

**రెండు రోజులు గడిచినా చర్యలు శూన్యం..**

**తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్..**

*కొణిజర్ల జూలై 15 ప్రభాతవార్త*

:విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్చే గురుదైవాలే ఉపాధ్యాయులు.. అంతటి పేరు తెచ్చుకోవలసిన గురువులు తమ గురుతర బాధ్యతను కొందరు మర్చిపోయి, బజారు రౌడీల్లా మారి తమ ప్రతాపాన్ని విద్యార్థులపై చూపి విపరీతంగా దాడి చేసి గాయపరచడం ఈ మధ్య పరిపాటిగా మారింది. అటువంటి దారుణ ఘటనే కొనిజర్ల మండల పరిధిలో తనికెళ్ల సమీపంలో గల బీసీ గురుకులంలో రెండు రోజుల క్రితం చోటుచేసుకొని ఆలస్యంగా వెలుగులోకి రావడం జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు ,కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి సమాచారం మేరకు.. కొనిజర్ల గ్రామానికి చెందిన చింతల ఉదయ్ కిరణ్ అనే మైనర్ విద్యార్థి,తనికెళ్ల సమీపంలో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాల (ఎంజెపిటీబీసీ)లో తొమ్మిదవ తరగతి చదువుతున్నారు. కాగా గత బుధవారం నాడు,సాయంత్రం రోల్ కాల్ సమయంలో , తోటి విద్యార్థులతో కలిసి కళాశాల బయట ఆవరణలోకి రాగా, అదే కళాశాలకు ఆనుకొని ఉన్న ముస్లిం మైనారిటీ కళాశాల మొదటి అంతస్తులో నుండి ఓ విద్యార్థి, ఉదయ్ కిరణ్ వైపు చూసి అసభ్యకరమైన సైగలు చేయడంతో, జరిగిన విషయాన్ని స్థానిక కళాశాలలో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ కి, విద్యార్థి ఉదయ్ కిరణ్ పిర్యాదు తెలపగా.. జరిగిన విషయమై విచారించకుండానే.. ఒక్కసారిగా ఆవేశానికి గురై విద్యార్థిని చితకబాది, చంపేస్తానని బెదిరిస్తూ , కొడుతుండడంతో ,అదే కళాశాలలోనే విద్యార్థి అన్న కూడా చదువుతుండడంతో, దెబ్బలు కొడుతూ గుద్దుతుండడాన్ని చూసి, దెబ్బలు కొడుతున్న పిఈటిని వద్దని వారించినా, వినకుండ అతన్ని కూడా చెంపలు వాయించి ,బజారు రౌడీలా వ్యవహరించి ,కళాశాల విద్యార్థులు భయభ్రాంతులకు గురి చేసినారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి కు విద్యార్థి పైన తప్పుడు సమాచారం ఇవ్వడం, ప్రిన్సిపాల్ కూడా జరిగిన ఘటనపై ఎటువంటి విచారణ లేకుండానే , తప్పంతా విద్యార్థిదేనని, ఉన్నతాధికారులకు నివేదించి, అనంతరం విద్యార్థి తల్లిదండ్రులను ఫోన్ చేసి పిలిపించి, జరిగిన విషయాన్ని దాచి , విద్యార్థిదే తప్పని బుకా యించి ,వేరే హాస్టలకు టీసీ ఇచ్చి పంపిస్తామని చెప్పడంతో. అతని తల్లిదండ్రులు తమ కొడుకుని ఇంటికి తీసుకొని వెళ్లి జరిగిన ఘటనపై పూర్తి సమాచారం తెలుసుకోగా. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చేసిన దాడి ని వివరించి చెప్పడంతో. ఇంతటి దారుణాని వడిగట్టడమేందని, గ్రామస్తులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావును తీసుకొని విద్యార్థిని ఎండబెట్టుకొని తల్లిదండ్రులతో బుధవారం ఉదయం బీసీ గురుకుల హాస్టల్ ముందు మూడు గంటలపాటు నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి పై దాడికి పాల్పడిన వ్యాయామ ఉపాధ్యాయుడుని తక్షణమే సస్పెండ్ చేసి , చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థికి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది. ఇట్టి ఘటనపై పలువురు స్పందిస్తూ, ఆదర్శవంతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కూడా , మైనర్ విద్యార్థి పై దాడి చేయడం దురదృష్టమని, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకొని , ఉన్నత విద్యకు కృషి చేయాలని కోరినారు. చర్యలు తీసుకుంటూ.. ప్రిన్సిపాల్ నాగమణి ఇట్టి విషయమై స్థానిక ప్రిన్సిపాల్ నాగమణి ని వివరణ కోరగా విద్యార్థి పై , వ్యాయామ ఉపాధ్యాయుడు దాడి చేసిన విషయం వాస్తవమేనని, జరిగిన విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించడం జరిగిందని, ఆ తదుపరి వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది.




## రెవెన్యూ అధికారిపై సైబర్ వల..?

**ఏసీబీ అధికారులమ ని చెప్పి డబ్బులు డిమాండ్..**

**అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు..**

*కొనిజర్ల జూలై 15 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గల తాహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ రెవెన్యూ అధికారికి ఫోన్ చేసి సైబర్ వల వేసిన ఘటన బుధవారం నాడు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత అధికారి తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో డీటీ"గా విధులు నిర్వహిస్తున్న అధికారికి , మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీని మాట్లాడుతున్న, మీరు గతంలో పనిచేసిన చోట్ల అనేక ఆరోపణలు ఉన్నాయనే కారణం చెప్పి, వెంటనే మీ మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది, అటువంటివేమీ చర్యలు లేకుండా ఉండాలంటే ఓ ఫోన్ నెంబర్ పంపిస్తా వెంటనే దానికి లక్ష రూపాయలు కొట్టాలని చెప్పడంతో, అనుమానం రావడంతో జరిగిన విషయమై స్థానిక కొనిజర్ల ఎస్ఐ సూరజ్ కు సమాచారం తెలిపి , కంప్లైంట్ చేయడం జరిగిందని, ఇట్టి విషయమై ఎంక్వయిరీ చేస్తున్నట్లు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ,ఎవరైనా ఏసీబీ అధికారులు, వేరోక అధికారులమని చెప్పి చెప్పి ఫోన్ చేసి డబ్బులు అడిగితే, భయపడకుండా వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.




## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

**గ్రామ సర్పంచ్ బాలు నాయక్**

*కారేపల్లి జూలై 15 ప్రభాతవార్త*

గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని రావోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న, రావోజీ తండా, మల్లన్న గూడెం, మునియా తండా, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయ తీలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. తమ ఇండ్లను ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటారు అదేవిధంగా రహదారులు , ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండ కుండా చూడాలని లేకపోతే దోమల వృద్ధి చెంది అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందన్నారు. ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలలు, పాఠశాలల సమీపంలోని పాన్ షాపులు, కిరాణా షాపుల తనిఖీ

*వైరా టౌన్ జూలై 15 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఉన్న పాన్ షాపులు, కిరాణా షాపులను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హానికరమైన గుట్కా, పొగాకు ఉత్పత్తులు, ఈసిగరెట్లు, గంజాయి మత్తు పదార్థాలు లేదా చట్టవిరుద్ధ వస్తువులు విక్రయించకుండా ఉండాలని దుకాణదారులకు కఠినంగా సూచించారు.అదేవిధంగా, 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించడం చట్టరీత్యా నేరమని అవగా హన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీ లలో పోలీస్ సిబ్బంది రమేష్, జ్యోతిర్మయి, శ్రీన్వాసమూర్తి పాల్గొన్నారు.



## డి సి సోమిరెడ్డి మార్కు కార్పొరేషన్ కే పరిమితమా...?

**ఖమ్మంలో ఉక్కు పాదం... గ్రామాల్లో యదేచ్ఛగా మద్యం**

**దుకాణాలు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైంజ్ అధికారులు**

**సిండికేట్ దందాతో మందుబాబుల జేబులకు చిల్లు**

**ఎమ్మార్పీ కంటే 25 రూ బెల్ట్ షాపులకు అదనంగా వసూళ్లు**

**వైన్‌షాపుల్లో స్టాక్ నిల్‌బెల్ట్ షాపుల్లో స్టాక్ ఫుల్**

*వైరా టౌన్ జూలై 15 (ప్రభాతవార్త)*

వైరా మండల పరిధిలోని మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి మద్యం దందా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని కొన్ని వైన్ షాపులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ దందా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఐదు వైన్‌షాపులకు చెందిన వ్యాపారులంతా వారి పరిధిలోని బెల్ట్ షాపులకు ఒక్కో బాటిల్ కు రూ.25 వరకు ధరలు పెంచి విక్రయించటం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు వైన్‌షాపులు ఉండాల్సిన స్టాక్‌ను ఉంచడం లేదని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్‌షాపుల్లో లభించని అన్ని రకాల బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో లభించడం పలు అనుమానాలకు తావిస్తోంది.బెల్ట్ షాపులను ప్రోత్సహించడం. అధిక ధరలకు మద్యం విక్రయించడంతో సిండికేట్ లాభపడుతూనే, అదే సమయంలో ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టాన్ని కలిగిస్తోందన్నది స్పష్టమవుతోంది. మరోవైపు మద్యం ప్రియులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు లభించాల్సిన మద్యం దొరక్క బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ప్రతీ ఏటా కోట్ల రూపాయల సిండికేట్ దందా జరుగుతుందని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్‌షాపుల్లో విక్రయించాల్సిన మద్యంను విక్రయించకుండా. బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయించి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఇలా ప్రభుత్వ ఖజానాకు గండికొడున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల కారణంగా.. అనేక ఇబ్బందులు వస్తున్నాయని గ్రామీణ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. గ్రామాల్లో అర్ధరాత్రి బెల్ట్ షాపుల మద్యం అమ్ముకాల వలన ఎన్నో రకాల సమస్యలు వస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. అర్ధరాత్రులు మద్యం సేవించి ఆకతాయిలు వివాదాలు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారనే సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. వైరా నియోజకవర్గంలోని మండలంలో ఐదు వైన్‌షాపులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలు మండలంలో జోరుగా చర్చ సాగుతున్నాయి. ఒక సిండికేట్ డాన్ పూర్తిగా కంట్రోల్ చేస్తూ...ఆ సిండికేట్ మొత్తాన్ని నడిపిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపులకు వచ్చిన మద్యంను వారి సిండికేట్‌కు అనుగుణంగా ఉన్న బెల్ట్ షాపులకు రూ.25 అధిక ధరలకు విక్రయిస్తూ వైన్ షాపుల్లో ఉండాల్సి న మద్యాన్ని బెల్ట్ షాపులకు అధిక ధరలకు తరలిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నా. ప్రభుత్వ అధికారులు కానీ ఎక్సైంజ్ అధికారులు కానీ పోలీస్ డిపార్ట్మెంట్ కానీ చూచిచూడనట్టు ఉంటూ వాటిపై చర్యలు తీసుకునే సాహసం చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బెల్ట్ షాపుల వల్ల గ్రామాల్లో అశాంతి.**

.గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడంతో సామాన్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. మద్యం సిండికేట్ డాన్ గ్రామీణ ప్రాంతాల్లో తన అనుచరులతో అనేక బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేయించి అధిక ధరలకు మద్యం విక్రయించడం చేస్తున్నారని మండలంలోని పలు గ్రామీణ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. బెల్ట్ షాపుల వల్ల అర్ధరాత్రులు ఫుల్లుగా మద్యం సేవించి కొందరు ఆకతాయిలు సామాన్య ప్రజలపై దాడులకు సైతం పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపులు ఎల్లవేళలా మద్యం విక్రయించడంతో గ్రామాల్లో అశాంతి వాతావరణం నెలకొంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు గ్రామస్తుల పదేపదే వచ్చే ఫిర్యాదులను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. 'మద్యం మాఫియా డాన్'కు బలమైన రాజకీయ, అధికారిక అండదండలు ఉన్నాయని, అందుకే ఎక్సైంజ్ శాఖ గాని పోలీస్ శాఖ గాని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వారిపై ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి.



# సింగరేణిలో తాటిచర్ల 2 బొగ్గు బ్లాక్ విజయోత్సవాలు

### హాజరైన సింగరేణి జీఎం పిఓలు ,అధికారులు...

**సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త**



సింగరేణి చరిత్రలో సరికొత్త మైలురాయిగా నిలిచిన తాడిచర్ల2 బొగ్గు బ్లాక్ మైనింగ్ లీజు సాధన విజయోత్సవ వేడుకలు సత్తుపల్లి ఏరియా పరిధిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో బుధవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, ప్రత్యేక పట్టుదల, ప్రజా ప్రభుత్వ నిరంతర కృషి ఫలితంగా 13 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ ఈ బ్లాక్ లీజు మంజూరు కావడంతో సింగరేణి వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నేడు ఉదయం 7:00 నుండి 7:30 గంటల వరకు మార్నింగ్ షిఫ్ట్ ప్రారంభ సమయంలో జేవీఆర్ ఓసీ, జేవీఆర్ సీహెచ్‌పీ, కిష్టారం ఓసీ, జేవీఆర్, డిస్పెన్సరీలలో కార్మికులు, అధికారులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగాసంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో భాగంగా జేవీఆర్ ఓసీలో పీఓ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు సత్తుపల్లి ఏరియా జీఎమ్ శ్రీ చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే జేవీఆర్ సీహెచ్‌పీలో భూక్యా రాంబాబు అధ్యక్షతన ఏరియా ఇంజనీర్ సోమశేఖర రావు, కిష్టారం ఓసీలో పీఓ ఎల్.ఎ.ఎస్.వి. సునీల్ వర్మ అధ్యక్షతన ఎస్ఓ టు జీఎమ్ శ్రీ బొల్లం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జేవీఆర్ డిస్పెన్సరీలో డాక్టర్ బి. నరసింహారావు అధ్యక్షతన వైద్య సిబ్బంది ఈ వేడుకలను నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి జీఎమ్ కార్యాలయంలో ఏరియా అధికారులందరితో హెచ్ ఓ డిస్ , కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రధాన విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు.ఈ చారిత్రాత్మక విజయ పండుగలో భాగంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులను ఉద్దేశించి పంపిన ప్రత్యేక స్ఫూర్తిదాయక సందేశాన్ని అధికారులు అందరికీ చదివి వినిపించారు. అనంతరం కార్మికులందరికీ డిప్యూటీ సీఎం సందేశం కలిగిన పాంప్లెట్లు మిఠాయిలను పంపిణీ చేశారు. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో 45 సంవత్సరాల పాటు సింగరేణికి ఉజ్వల భవిష్యత్తును, తెలంగాణకు ఇంధన భద్రతను ఇచ్చే తాడిచర్ల2 కేటాయింపుతో పాటు, భవిష్యత్తులో కోయగూడెం, సత్తుపల్లి వంటి మరిన్ని బొగ్గు బ్లాకులను సింగరేణికి తీసుకొస్తామనే డిప్యూటీ సీఎం హామీ పట్ల కార్మిక లోకం హర్షం వ్యక్తం చేసింది.తాటిచర్ల 2 సాధన విజయోత్సవ సభలో ఏఐటి యుసి....సత్తుపల్లి ఏరియా పరిధిలోని జేవిఆర్ఓసి లో తాటిచర్ల 2 బ్లాక్ సాధన విజయోత్సవ సభలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచర్ల టు సాధన సింగరేణి సంస్థ భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఆయన అన్నారు. తాడిచర్ల బొగ్గు బ్లాక్ కాకుండా రాష్ట్రంలోని ఉన్న అన్ని గనులన్నీ సింగరేణికి వచ్చే విధంగా చూడాలని సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.

# జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎఫ్ఎస్ఐ కోర్స్ ప్రారంభం

**సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త**





సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (అటానమస్), సత్తుపల్లి వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన బి.కాం బి ఎఫ్ ఎస్ ఐ – బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం కళాశాల ప్రాంగణంలోని సెమినార్ హాల్లోఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,సత్తుపల్లి శాఖ మేనేజర్ డి. మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై నూతన కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకు బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన బి ఎఫ్ ఎస్ ఐ కోర్సు విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, డిజిటల్ ఫైనాన్స్, బ్యాంకింగ్ సేవలపై అవగాహనపెంపొందించుకోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. గోపి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్య మైన,ఉద్యోగోపయోగ విద్యను అందించాలనే లక్ష్యంతో కళాశాలలో ఈ నూతనకోర్సునుప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో కూడా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును మరింత బలోపేతం చేయడానికి కళాశాల కృషిచేస్తోందన్నారు.వాణిజ్యశాఖాధిపతి డా. ఓ. చెన్నారావు మాట్లాడుతూ బి ఎఫ్ ఎస్ ఐ కోర్సు ద్వారా విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ మార్కెట్లు, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ బ్యాంకింగ్ వంటి రంగాల్లో సమగ్రఅవగాహనతో పాటు నైపుణ్య శిక్షణ అందించ బడుతుందని వివరించారు.కోర్సు సమన్వయకర్త డా. టి. కృష్ణారావు కార్యక్రమాన్ని సమన్వయం చేసి, కోర్సు లక్ష్యాలు,నిర్మాణం,భవిష్యత్ ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కల్లూరులో వర్షాభావ పరిస్థితుల్లో కరువు ఛాయలు

### బీడు భూములుగా మారుతున్న వ్యవసాయ పొలాలు

### ఎల్ నినో ప్రభావంతో దిగాలు పడ్డ రైతులు

కల్లూరు, జులై 15, ప్రభాతవాక్తల్లూరు మండల పరిధిలోనిరో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల వలన కల్లూరు మండలంలో కరువు చాయలు ఏర్పడుతున్నాయి. మండల పరిధిలోని చిన్న కోరుకొండి ,తెలగవరం, మర్లపాడు, పోచవరం, వెన్నవల్లి ,తాళ్లూరు వెంకటాపురం, పెద్ద కోరుకొండి ,చెన్నూరు, లింగాల ,ఎర్రబోయినపల్లి , చంద్రు పట్ల ,రఘునాథ్ గూడెం తదితర గ్రామాలలో వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయం అనుకూలంగా ఉండే పొలాలు ఈ సంవత్సరంబీడు భూములుగా మారుతున్నాయి. గత సంవత్సరం ఈ సమయంలో ఈ సీజన్లో వరి నాట్లు పూర్తి కావచ్చాయి. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన బీడు భూములుగా మారుతున్నాయి. ఈ సంవత్సరం చెరువులు, కుంటలు, నేలబావులు, బోరుబావుల కింద మొత్తం 13 వేల ఎకరాలలో మాత్రమే వరి సాగు అయ్యే అవకాశం ఉంది. మిగతా భూముల్లో పంటలు సాగు ప్రశ్నార్థకంగా మారనుంది. జూన్ నెలలో సాధారణంగా పడిన వర్షాలు అనుకూలంగా ఉన్న జులై నెలలో 15 రోజులు గడిచిన కూడా నేటికీ చుక్కనీరు వర్షం పడనందున అన్ని విధాలుగా పంటలకు సాగుకు ప్రశ్నార్థకంగా మారింది. వచ్చిన గోదావరి జలాలతో కుంటలు, చెరువులు, కాలువల ద్వారా ఒక నెలకు మాత్రమే సరిపోయే అవకాశం ఉన్నందున మిగతా రోజుల్లో పరిస్థితి ఏమిటి అని



రైతుల్లో చర్చ మొదలైంది. దీంతో రైతులు దిగాలు పడుతున్నారు. పగటిపూట అధిక ఉష్ణోగ్రత వలన చెరువులు కుంటల్లో వ్యవసాయ బావులు బోరుల్లో నీరు ఆవిరిగా మారి నీటి శాతం తగ్గిపోతోంది .భూమిలో తేమ శాతం కూడా తగ్గిపోవడం వలన పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఈ సంవత్సరం పంటలు దిగుబడి ఉమ్మడి జిల్లాలో కల్లూరు వరి ప్రధమంగా ఉన్న ఈ సంవత్సరం చివరి దశలో ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో ప్రతి సంవత్సరం సాగర్ ఆయకట్టు పరిధిలో 33,000 ఎకరాలలో వరి పంట కొనసాగుతూ ఉంటుంది కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని వివరిస్తున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారి ఎం రూప వివరిస్తూ వర్షాభావ పరిస్థితుల వలన ఆరుతడి పంటలు మూడు నెలల్లో వచ్చే పంటలు వేసుకొని రైతులు సాగు చేసుకోవాలని రైతులను వ్యవసాయ శాఖ అధికారి కోరారు.




# భౌతికకాయ దానం,మానవత్వానికి మహోన్నత సేవ

**వేంసూర్,జులై 15,ప్రభాతవార్త**



వేంసూరు గ్రామ నివాసి తక్కెళ్ళపాటి భాస్కరరావు మంగళవారం రోజు పరమపదించారు.తన భౌతికకాయాన్ని సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం మమత మెడికల్ కాలేజీకి విద్యార్థుల వైద్య విద్యాభ్యాసం కోసం దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్ వెల్ది.జగన్మోహన్ రావు,లయన్ పెనుగొండ రమేష్,లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ చల్లగుండ్ల.అప్పారావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ దాసరి ఉమామహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ మహోన్నత నిర్ణయం తీసుకుని భౌతికకాయ దానానికి ముందుకు వచ్చిన తక్కెళ్ళపాటి భాస్కరరావు కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్,సత్తుపల్లి తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు,తెలియజేశారు.

# మున్సిపల్ శానిటేషన్ కార్మికుల్ని పరామర్శించిన కమిషనర్,కాంగ్రెస్ నేత

**సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త**



సత్తుపల్లి మున్సిపాలిటీలో శానిటేషన్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న గుమ్మడయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన మున్సిపల్ శానిటేషన్ కార్మికుడు గుమ్మడయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎం.డి. కమల్ పాషా, మున్సిపల్ కమిషనర్ కె నరసింహులు బాధితుడి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అలాగే గుమ్మడయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

# నేడు సత్తుపల్లికి రానున్న ఉప ముఖ్యమంత్రి.. ముగ్గురు మంత్రులు

### యాతాల కుంట టన్నెల్ ను పరిశీలించనున్న మంత్రులు

### హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టరు సిపి

**సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు సంబంధించిన యాతాలకుంట వద్ద నిర్మించిన టన్నె ల్ ను పరిశీలించడానికి ఉప ముఖ్యమంత్రి, తోపాటు ముగ్గురు మంత్రులు గురువారం రానున్నారు. మండల పరిధిలోని యాతాల కుంట గ్రామం వద్ద 1. 78 కిలోమీటర్ల పొడవున దాదాపు ఏడాదిన్నర కాలం పాటు పనిచేసి ఇటీవల పూర్తి అయినటన్నెలను పరిశీలించడానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రితుమ్మలనాగేశ్వరరావులు రానున్నారు. సత్తుపల్లి ట్రంకు 43 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న కాలువ ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే దీనికి రూ 700 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇటీవల కాలంలోనే యాతాలకుంట ప్రదేశం వద్ద టన్నెల్ పనులు ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్మాణాలు పూర్తి చేశారు. ఇట్టి నిర్మాణ పనులను పరిశీలించేందుకు ఉపముఖ్యమంత్రి తో పాటు పై ముగ్గురు మంత్రులు హెలికాప్టర్ ద్వారా పై ప్రదేశానికి రానున్నారు. హెలికాప్టర్ వచ్చే ప్రదేశాన్ని బుధవారం ఖమ్మం కలెక్టర్ దివాకర్ టిఎస్, ఖమ్మం కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్ ,అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి , కల్లూరుసబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవలుపె ప్రదేశాన్నిపరిశీలించారు.

## ప్రభుత్వ విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

*నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వ విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, తహశీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు.



బుధవారం రాయగూడెం గ్రామంలో ఫ్రీ ప్రైమరీ సెక్షన్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే ప్రోత్సాహకాలను విద్యార్థులు పొంది ప్రయోజకులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. పాఠశాల లను బలోపేతం చేసేందుకు కార్యచరణను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, కాంప్లెక్స్ హెచ్యం నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ. నాగేశ్వరరావు, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా, విక్రయం,వినియోగంపై కఠిన చర్యలు :

**ఏసీపీ టాస్క్ ఫోర్స్‌గంజాయి తాగుతూ..**

**పట్టుబడ్డ ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్**

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

జిల్లాలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై దృష్టిసారించి రవాణా, విక్రయం, వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించడంతో మంగళవారం టాస్క్ ఫోర్స్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి, డ్రగ్స్ రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం సేకరించి దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకోని చట్టపరమైన చర్యల నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్లలో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. ఇటీవల కాలంలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట గంజాయి వినియోగిస్తూ... యువకులు పట్టుబడుతున్న నేపథ్యంలో దీనిపై పోలీస్ కమిషనర్ సీరియస్‌గా దృష్టిసారించారని, ఏజెన్సీ నుంచి నగరానికి గంజాయి దిగుమతి అవుతున్న మార్గాలతో పాటు వినియోగం ఎక్కువగా వుంటున్న ప్రాంతాలపై నిఘా వుంచాలని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో పాటు డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేకంగా నియమించిన బృందానికి పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎవరైనా గంజాయి, మత్తుమందులతో పట్టుబడినా, వినియోగిస్తూ దొరికితే...వారిపై కేసులు నమోదుచేసి చేతులు దులిపేసుకోవడం కాకుండా వాటిని ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు...ఎక్కడకు తీసుకువెళుతున్నారు...ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేశారనే సమాచారాన్ని సేకరించి మూలాలు వెలికితీస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నగరంలో రాత్రి ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారని మరో ఇద్దరు పారిపోయారని తెలిపారు. విచారణలో వారికి ఎక్కడి నుంచి గంజాయి వచ్చిందనే దానిపై ఆరాతీసినట్లు విచారించారు. గంజాయి సేవించిన వారితో పాటు మిగిలిన వారిపైనా పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేసులోనూ ఇదే తరహాలో వ్యవహరించడం ద్వారా గంజాయి, డ్రగ్స్ సరఫరా చైన్‌ను బ్రేక్ చేయవచ్చని ఏసీపీ టాస్క్ ఫోర్స్ పేర్కొన్నారు.ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నవరపేట వద్ద, ఎండు గంజాయి తాగుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి, వీరిలో ఒకరిని అదుపులోకి తీసుకోగా, మరొకరు పరారయ్యారని చెప్పారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని విచారించి, అతని వద్ద ఉన్న 40 గ్రాముల ఎండు గంజాయి ప్లాస్టిక్ సీసాలు, రోల్ పేపర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరుకూరి మామిడి తోట వద్ద, ఇద్దరు యువకులు గంజాయి తాగుతున్నట్లు గుర్తించి ఒకరిని అదుపులోకి తీసుకోగా, మరొకరు పారిపోయారాని, 5 గ్రాముల ఎండు గంజాయి, యాక్టివా ద్విచక్ర వాహనం, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండవ మెడికల్ ఆఫిసర్ నియామకంపై జాప్యం.

**ప్రస్తుతం ఉన్న మెడికల్ ఆఫీసర్ ఇరవై రోజులపాటు సెలవు.**

**గర్భిణీలు, పిల్లలు, ప్రజారోగ్యంపై అలసత్వం ఎందుకని ప్రశ్నిస్తున్న ప్రజలు.**

**రోజుకో డాక్టర్ డ్యూటీలో ఉండటం ఒకొక్కరోజు డ్యూటీకి రాకపోటం వలన ఇబ్బంది పడుతున్న ప్రజలు**

*తిరుమలాయపాలెం జూలై 15 ప్రభాత వార్త*

మండలం తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నిర్వహణపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పీహెచ్‌సీలో ఉన్న ఏకైక రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. వసుంధర 20 రోజులపాటు సెలవుపై వెళ్లగా, ఆమె స్థానంలో మరో రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్‌ను నియమించకుండా ఆయుష్ వైద్యుడితో తాత్కాలికంగా సేవలు కొనసాగించడం, ఒక్కొక్కరోజు ఒకొక్క డాక్టర్ డ్యూటీ కి రావటం , రాకపోవటం స్థానికుల్లో ఆందోళనకు దారితీస్తుంది . ఈ పీహెచ్‌సీకి ప్రతిరోజూ



వైద్య నిమిత్తముగా 80 నుంచి 130 మంది వరకు సాధారణ, అత్యవసర రోగులు వస్తుంటారు. గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు కూడా ఈ ఆస్పత్రిపైనే ఆధారపడుతున్నారు. అయినప్పటికీ ముందస్తు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఏకంగా 20 రోజుల సెలవుకు అనుమతి ఇవ్వడం ప్రజారోగ్యంపై నిరక్ష ్య వైఖరికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు.ఒకే ఒక్క రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్ ఉన్న పీహెచ్‌సీలో ఇంత సుదీర్ఘ సెలవు మంజూరు చేసే ముందు ప్రత్యామ్నాయంగా మరో వైద్యుడిని నియమించడం వైద్యశాఖ బాధ్యత కాదా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కేవలం తాత్కాలిక ఏర్పాట్లతో ప్రభుత్వ వైద్య సేవలను కొనసాగించడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో బాధ్యత ఎవరు వహిస్తారనే సందేహాలు తలెత్తుతు న్నాయి.ఈ వ్యవహారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎం !!హెచ్‌వో) తీరు కూడా విమర్శలకు గురవుతోంది. ప్రజలకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి న సమయంలో, ప్రత్యామ్నాయ రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్‌ను నియమించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవు తోంది.జిల్లా కలెక్టర్, డీఎం !! హెచ్‌వో వెంటనే జోక్యం చేసుకుని సుబ్లేడు పీహెచ్‌సీకి రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్‌ను నియమించి, ముఖ్యంగా గర్భిణీలు, అత్యవసర రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇట్టి విషయంపై డి ఏం !!హెచ్ వో ని వివరణ కొరగా అక్కడే పనిచేస్తున్న ఒక ఆయుర్వేద వైద్యుడినినియమించామని వేరే వద్దనుండి డాక్టర్ వస్తున్నారని మనకి పూర్తి స్థాయిలో పోస్టు కొరతగా ఉన్నందున ఇలాంటి సమస్స్య లు ఎదురవుతున్నాయని తెలిపారు. ఏది ఏమైనా సెలవులపై వెళ్లిన మెడికల్ ఆఫీసర్ వచ్చేంత వరకు అలాగే ఆతరువాత కూడా రెండవ రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్ ని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

**కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*

ప్రస్తుత వర్షాభావం పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ వెల్లడించారు. బుధవారం మోటాపురం, మండ్రాజుపల్లి, చెరువుమాధారం, ముజ్జుగూడెం గ్రామాల లోని రైతు వేదికలలో రైతులకుఅవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఈ సీజన్ ఎల్నినో ప్రభావం తీవ్రతరం చూపుతుందన్నారు. వరి కాకుండా ఇతర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. 60 రోజులలో పంట చేతికొచ్చే వాటిని సాగు చేసుకోవాలన్నారు. పప్పు దినుసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ కాల పరిమితి పంటలనే రైతులు ఎంచుకోవాలని అన్నారు. పంట కుంటలకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తిగా వంద శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు. వరి తప్పనిసరి అయితే, వారికి సాగునీటి సౌకర్యం ఉన్నప్పటికీ సాగు విస్తీరణం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఆయా క్లస్టర్స్ ఏఈఓ లు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## మరుగు దొడ్డి చిన్నదే ఐనా పనిలో జాప్యం మాత్రం పెద్ది.

**అధిఖారుల అలసత్వమా లేక కాంట్రాక్టర్ పనితీరులో లోపమా అంటున్న ప్రజలు.**

*తిరుమలాయపాలెం జూలై 15 ప్రభాత వార్త*

.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రారంభించిన ప్రజా మరుగుదొడ్డి



నిర్మాణ పనులు కోన సాగుతూ.. ఆగుతూ నెలల తరబడి కొనసాగుతున్నది . దీంతో పనులు ఇప్పటికీ పూర్తి కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటి కైనా మరుగుదొడ్డి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు, మండల కేంద్రానికి వచ్చే మహిళలు , వృద్ధులు ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో షేక్.సిలార్ సాహెబ్‌ను ప్రభాత వార్త వివరణ కోరగా, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుంది

*నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*

బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసంమరింత గుర్తింపు వచ్చేలా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం ను తహశీల్దార్ పి.రాంప్రసాద్ తో కలిసి ఆయన పర్యటించారు. నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మ దంపతులు, బీఎల్ఎపి హైద్రాబాద్ చాప్టర్, నల్లగొండ బుద్ధ విహార్ చారిటబుల్ ట్రస్టు, నేలకొండపల్లి గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బౌద్ధక్షేత్రం ఆవరణ బయట నూతనంగా ఏర్పాటు చేసిన చేతి పంపు ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో బౌద్ధక్షేత్రం అభివృద్ధి కోసం ప్రత్యేక తరువాత తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. దేశ, విదేశాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా అభివృద్ధి ప్రత్యేక అడుగులు త్వరలోనే పడనున్నట్లు తెలిపారు. దేశ, విదేశాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా అభివృద్ధి ఉండనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మ, వార్డ్ మెంబర్ లింగం యలమంద, గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ప్రతినిధులు బసవయ్య, , జాఫర్, దుడ్డెల రవికుమార్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్‌లోనే ఇసుక బుకింగ్ ప్రక్రియ జరగాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ప్రభుత్వ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి**

**ఇంజనీరింగ్ శాఖల వారీగా ఇసుక వినియోగంపై సమగ్ర నివేదిక సమర్పించాలి**

**ఇసుక సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం అర్బన్ ,జూలై 15(ప్రభాత వార్త)**

జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక సరఫరా ఆన్లైన్ లోనే బుకింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇసుక సరఫరాపై వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక సరఫరా ఆన్లైన్ లో పూర్తి పారదర్శకంగా జరగాలన్నారు. జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఎంత పరిమాణం ఇసుక, ఎక్కడెక్కడి నుండి పొందింది నివేదిక స్సర్పించాలన్నారు. ఇసుకను టీజీఎండీసీ, స్యాండ్ బజార్, స్థానికంగా సమకూర్చుకోవాలని, ఇదీ బుకింగ్ ఆన్లైన్ లోనే చేయాలని అన్నారు.జిల్లాలోని అన్ని స్యాండ్ బజార్ లలో 1000 క్యూబిక్ మీటర్ల మేర ఇసుక అందుబాటులో ఉంచామన్నారు. ఇసుక రీచ్ ల వారీగా వచ్చిన ఆదాయం వివరాలు వెంటనే సమర్పించాలని, ఇట్టి ఆదాయాన్ని నిబంధనల మేరకు ఆయా గ్రామ పంచాయతీ తదితరాలకు పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంజనీరింగ్ శాఖలు తమ తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల విషయమై సమస్యలు ఉంటే వెంటనే నివేదిక అందించాలని, అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖలచే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అలసత్వం లేకుండా, నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనుల పూర్తికి కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీవో టిజిఎండిసి జి. శంకర్, మైన్స్ ఏజి ఏ. రమేష్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, పీఆర్ ఇఇ లు మహేష్ బాబు, రామకోటి, డిఇ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్‌పై రాజకీయ పార్టీల సహకారం అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి అంకిత్**

**కొత్తగూడెం, జూలై 15 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్2026) కార్యక్రమం కొన సాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి అంకిత్ తెలిపారు. 15072026 నాటికి జిల్లాలోని మొత్తం 9,96,198 మంది ఓటర్లలో 5,44,047 మంది (54.61) ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఫారాలు సేకరించి డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా, ఆగస్టు 31 వరకు క్లెయిమ్స్, అభ్యం తరాలు, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల కానుందని చెప్పారు. రాజకీయ పార్టీలు తమ బీఎల్ఏలు- బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయడం, ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్లను ప్రోత్సహించడం, ఏఎస్డి జాబితాలను పరిశీలించి లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావడం వంటి అంశాల్లో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్, ఎన్నికల విభాగం అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డ... ప్రజల న్యాయవాదిగా

**అడ్వకేట్ భూక్య రవికుమార్ నాయక్ హఠాన్మరణం**

**ఇల్లందులో విషాద ఛాయలు**

**గుమస్తాగా మొదలైన ప్రయాణం...**

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడి వరకు ఎదిగిన జీవితం**

**న్యాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన ప్రజల లాయర్‌కు అశ్రునివాళి**



**ఇల్లందు, జూలై 15, ప్రభాతవార్త:**

పేదరికం ఒక మనిషి లక్ష్యాన్ని అడ్డుకోలేదని తన జీవితంతో నిరూపించిన వ్యక్తి అడ్వకేట్ భూక్య రవికుమార్ నాయక్. చిన్న కుటుంబంలో జన్మించి, జీవనోపాధి కోసం ఓ న్యాయవాది వద్ద గుమస్తాగా చేరిన యువకుడు... అదే న్యాయ స్థానంలో ఒక రోజు న్యాయవాదిగా నిలవాలనే కలను గుండెల్లో పెట్టుకుని కష్టపడి చదివి లా పూర్తి చేశాడు. అనంతరం న్యాయ వాదిగా కోర్టు ప్రాంగణంలో అడుగుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు.అయితే, ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన సమయంలోనే గుండెపోటుతో ఆయన ఆకస్మికంగా కన్నుమూయడం ఇల్లందు పట్టణంతో పాటు నియోజకవర్గ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఈ వార్త తెలిసిన వెంటనే న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, ఆయనను వ్యక్తిగతంగా తెలిసిన వారంతా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

**గుమస్తా నుంచి గౌరవనీయ న్యాయవాది వరకు...**

పేద కుటుంబంలో జన్మించిన రవికుమార్ నాయక్‌కు చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి ఉన్నా, ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా నిలిచాయి. కుటుంబానికి తోడుగా ఉండేందుకు ఒక న్యాయవాది వద్ద గుమస్తాగా పనిచేయడం ప్రారంభించారు. కోర్టు వాతావరణంలో న్యాయవాదుల వాదనలు, న్యాయ ప్రక్రియలను దగ్గరగా గమనిస్తూ "ఒక రోజు నేనూ న్యాయవాది కావాలి" అనే లక్ష్యాన్ని ఏర్పరచుకున్నారు.అనుకున్న లక్ష్యాన్ని వదలకుండా కష్టపడి లా విద్యను పూర్తి చేసి న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. సీనియర్ న్యాయవాదుల వద్ద మెళకువలు నేర్చుకుంటూ ప్రతి కేసును బాధ్యతగా నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు.ప్రజల సమస్యలే తన బాధ్యతగా భావించిన వ్యక్తిన్యాయసలహా కోసం తన వద్దకు వచ్చిన వారిని కేవలం క్లయింట్లుగా కాకుండా కుటుంబ సభ్యుల్లా చూసేవారని ఆయనను దగ్గరగా చూసిన వారు గుర్తు చేసుకుంటున్నారు. భూమి వివాదాలు, కుటుంబ సమస్యలు, పేదల న్యాయపరమైన ఇబ్బందులు... ఏ సమస్య వచ్చినా చట్టపరంగా సరైన మార్గం చూపిస్తూ అనేక మందికి అండగా నిలిచారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారికి అందుబాటులో ఉండేలా న్యాయసేవలు అందించేవారని పలువురు చెబుతున్నారు.

**అందరితో ఆప్యాయత... అదే ఆయన అసలు సంపద**

కోర్టు ప్రాంగణంలోకి అడుగుపెట్టిన ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరించడం ఆయన సహజ స్వభావం. సీనియర్ న్యాయవాదులైనా, జూనియర్ లాయర్లైనా, కోర్టు సిబ్బందైనా, కక్షి దారులైనా అందరితో ఒకేలా స్నేహ పూర్వకంగా, ఆప్యాయంగా మెలిగేవారు.అందుకే ఆయనకు కేవలం న్యాయవాదుల్లోనే కాదు, కోర్టుకు వచ్చే సాధారణ ప్రజల్లో కూడా ప్రత్యేక గౌరవం ఏర్పడింది.

**రెండు పర్యాయాలు బార్ అధ్యక్షుడిగా...**

నాయకత్వానికి నిదర్శనంఇల్లందు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు ఎన్నికై తన నాయకత్వాన్ని చాటుకున్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ, తోటి సభ్యులను కలుపుకొని జిల్లా కోర్టు, హైకోర్టు స్థాయిలో అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం కోసం శ్రమించారు.ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లోనూ మరోసారి విజయం సాధించడం ద్వారా తనపై తోటి న్యాయవాదులకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

**మధ్యలోనే ఆగిపోయిన విజయప్రయాణం**

జీవితంలో మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని, న్యాయరంగంలో మరింత సేవ చేయాలని భావిస్తున్న తరుణంలోనే గుండెపోటు రూపంలో మృత్యువు ఆయనను కబళించింది. ఇంకా ఎన్నో సేవలు చేయాల్సిన వ్యక్తి ఇంత చిన్న వయసులోనే అందరినీ విడిచి వెళ్లిపోవడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.కన్నీటి నివాళులతో వీడ్కోలుఅడ్వకేట్ భూక్య రవికుమార్ నాయక్ మరణం ఇల్లందు న్యాయవాదుల సంఘానికే కాకుండా మొత్తం నియోజకవర్గానికి తీరని లోటుగా పలువురు అభిప్రాయ పడుతున్నారు. పేదరికాన్ని జయించి పట్టుదలతో ఎదిగిన ఆయన జీవితం యువతకు ఆదర్శమని, ప్రజల కోసం పనిచేసిన న్యాయవాదిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సన్నిహితులు, న్యాయవాదులు, ప్రజలు కన్నీటి నివాళులు అర్పిస్తున్నారు.

# అరణ్యంలో హంగామా.. హౌరాను తలపిస్తున్న గుడుంబా స్థావరం

**ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమా? లేక కుమ్మక్కా?**

**స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం**

**సారపాక, ప్రభాతవార్త:**



జిల్లాలో అటవీ సంపదను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తూ, భారీ ఎత్తున నాటు సారా తయారీ దందా సాగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మోతె పట్టి నగర్, ఇర వెండి గ్రామాల మధ్య విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతంలో పశ్చిమ బెంగాల్‌లోని ప్రసిద్ధ హౌరా మార్కెట్‌ను తలపించేలా ఒక భారీ గుడుంబా స్థావరం కొద్ది రోజులుగా నిర్వహించబడుతున్నట్లు ఆధారాలు లభించాయి.స్థానికులు అందించిన ఫోటోలు, వీడియోలను పరిశీలిస్తే అక్కడి పరిస్థితి భయానకంగా ఉంది. తాత్కాలిక నివాసాలు కార్మికులు బస చేయడానికి టార్పాలిన్లతో గుడిసెలు ఏర్పాటు చేశారు.సారా తయారీ సామగ్రి సుమారు 10 నుండి 15 నీలి రంగు ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇనుప పాత్రలు, పైపులు కనిపించాయి.భారీ కట్టెల నిల్వ సారా కాచేందుకు రెండు ట్రాక్టర్లకు సరిపోయేంత కట్టెలను ఒకచోట పోగుచేశారు. వీటిని మిషన్ కట్టింగ్ పరికరాలతో అడవిలోని చెట్లను నరికి తెచ్చినట్లు స్పష్టమవుతోంది.పొయ్యిలు రాళ్లతో భారీ పొయ్యిలు కట్టి, కాలిన బూడిద కుప్పలుగా పడి ఉన్నాయి. అడవిలోపలికి రాకపోకల కోసం బైక్ కూడా ఉంది.ఈ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు ప్రతిరోజు గస్తీ నిర్వహిస్తామని చెప్తుంటారు. అయినప్పటికీ ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమాలను వారు గుర్తించలేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఒక పేద రైతు ఇంటి అవసరాలకు రెండు కట్టెలు నరికితే వెంటనే ఇంటికి వచ్చి కేసు పెట్టి, జరిమానా విధించే ఫారెస్ట్ సిబ్బంది ఇక్కడ రెండు ట్రాక్టర్ల కట్టెలు నరికి, అడవిని నాశనం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంత భారీగా నిల్వ చేసిన కట్టెలను సారా తయారీకే ఉపయోగిస్తున్నారా? లేక ఇటుక బట్టీలకు అధిక ధరకు విక్రయిస్తున్నారా,హోటళ్లు, ఫంక్షన్లకు సరఫరా చేస్తున్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.కింది స్థాయి సిబ్బంది కుమ్మక్కుతోనే ఈ దందా సాగుతుందా? లేక వారికి సమాచారం అందించినా పైఅధికారులు పట్టించుకోవడం లేదా? అనేది తేలాల్సి ఉంది.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, డి ఎఫ్ ఓవెంటనే స్పందించి, బాధ్యులైన ఫారెస్ట్ సిబ్బందిపై, గుడుంబా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు. పైస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ వేగవంతం చేయాలి.

**కమ్మవారి కళ్యాణ మండపంలో బిఎల్ వో..బి.ఎల్ ఎ..అధికారులతో ఎస్.ఐ.ఆర్ పురోగతిపై సమీక్ష .**

**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి**

**.వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్.**

*ఏన్కూరు, జూలై 15, ప్రభాత వార్త :*

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్..ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వ హించాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సూచించారు.మండల కేంద్రమైన ఏ న్కూరులోని కమ్మ వారి కళ్యాణ మండపంలో బూత్ లెవెల్ అధికారులు ( బి.ఎల్.వో.లు )..బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ.లు ) అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్ ) ప్రక్రియ పురోగతిపై మాలోతు రాందాస్ నాయక్ సమీక్షి ంచారు.ఈ సంద ర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారత ఎన్నికల కమిషన్ నిర్వహి స్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకొని..సంబం ధిత ఇమ్మిగ్రేషన్..ధ్రువీకరణ ఫారాలను పూర్తి చేసి బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.వో)లకు అందజేసి తమ ఓటు హ క్కును రక్షి ంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అర్హులైన ఒక ఓటు కూడా జాబితా నుంచి మినహాయింపులకు గురి కాకుండా ప్రతి గ్రామంలో దృష్టి సారించాలని ఆయన సూచించారు.ప్రతి గ్రామంలో సాటింపు వేసి ఒక దగ్గర కూర్చుని ఫారాల నింపాలని ఆయన బి.ఎల్.వో..బి.ఎల్. ఏ..లకు ఆయన ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను అడ్డం పెట్టుకొని అర్హులైన వారి ఓట్లను తొలగించే కుట్రలు చేసిందని ఆయన అన్నారు.గత ములో ఒక ఉత్తరప్రదేశ్ లోనే 2.04 కోట్లు పేర్లు..పశ్చిమ బెంగాలలో 91 లక్షల పేర్లు ఓటర్ల జాబితా నుండి తొలగిం పునకు గురి అయ్యాయని ఆయన అన్నారు.ఇటువంటి పరిణామాలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని..అందుకే స్థా నిక సంస్థల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ అర్హుల ఓట్లు తొలగిపోకుండా కాపాడాలని ఆయన సూ చించారు.బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న పార్టీలను బతకనీయడం లేదని ఆయన అన్నారు.ఓటు లేకపోతే విలువ ఉం డదని ఆయన అన్నారు.నిర్ణీత గడువు లోగా అన్ని ఎన్యూమ రేషన్ ఫారాలను సేకరించి..వాటి డిజిట లైజేషన్ ప్రక్రి యను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఎన్నికల సంఘం నిబంధనలకు అను గుణంగా పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించి..అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సమ న్వయంతో పని చేయాలని ఆయన అన్నారు.ఏన్కూరు మండలంలో సుమారు 28,104 ఓట్లు ఉండ గా..ఇంకా 7,3 15 ఓట్లు పరిశీలన పెండింగ్లో ఉందని..సమయం తక్కువగా ఉన్నందున యుద్ధ ప్రాతిపదికన ప్రక్రియను పూర్తి చే యాలని ఆయన బిఎల్ ఎ..బిఎల్ వో లకు ఆదేశించారు.మండలంలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ బాధ్య తాయు తంగా నిధులు నిర్వహించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.నాచా రం గ్రామపంచాయతీలో రికార్డు స్థాయిలో 91 శాతం ప్రక్రియను పూర్తి చేసిన బిఎల్ ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉషా రాణిని..అదేవిధంగా కేసుపల్లి గ్రామపంచాయతీ బిఎల్ వో శంకరు కు కేటాయించిన 1,175 ఓట్లలో..1,171 ఓ ట్ల 99 శాతం రికార్డ్ స్థాయిలో పరిశీలన పూర్తి చేయడం జరిగిందని వారిద్దరినీ మాలోతు రామదాసు నాయక్ ప్ర త్యేకంగా అభినందించారు.అనంతరం మండల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు మాట్లాడుతూ..మండలంలో ఎ లాంటి అవకతవకలు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడమే లక్ష ్యంగా ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొ నసాగుతుందని ఆయన అన్నారు.బి ఎల్ వో లు ఓటర్ల జాబితా ఫారాలు పూర్తి చేసే సమయంలో ఎలాంటి తప్పు లు దొర్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు..మార్గదర్శకాలను ఆయన వివరించారు.బి ఎల్ వో లు..బి ఎల్ ఏలు ప రస్పర సమయంతో వ్యవహరిస్తూ ఈ బాధ్యతను విజయవంతం చేయాలని ఆయన వారిని కోరారు.ఈ కార్యక్రమ ములో మండల తహసిల్దార్ శేషగిరిరావు,ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంపీఓ జీవిఎస్ నారాయణ,సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చి రామ్ నాయక్, మండల మాజీ అ ధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా కార్యదర్శి సామేలు, యూత్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,ఓబీసీమం డల అధ్యక్షుడు మొగిలి నాగరాజు,మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు,జాస్తి జనార్ధన్,ముక్తి వెంకటేశ్వర్లు,వాసిరెడ్డి నాగేశ్వం రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్,తాళ్లూరి నవీన్,పంతగాని నరేష్, సాయి రోహిత్, దళపతి భువనే శ్వర్ రాజు, బిఎల్ ఏ లు,బి ఎల్ వో లు, గ్రామపంచాయతీ సర్పంచులు,ఉప సర్పం చులు,పంచాయతీ కార్యదర్శులు,మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.ఐ.ఆర్.ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు.

*ఏన్కూరు,జూలై 15, ప్రభాతవార్త :*

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్..ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా..ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి..బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ తక్కెళ్ల పల్లి రవీందర్ రావు తూతక్కలింగన్న పేట గ్రామంలో ఇంటెన్సివ్ రివిజన్..కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.వైరా నియోజక వర్గం ఏన్కూరు మండల పరిధిలోని తూతక్కలింగన్నపేట గ్రామంలో నిర్వహించిన స్పెషల్ ఇం టెన్సివ్ రి విజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బాదావత్తు బాలాజీ అధ్య క్షతన నిర్వహించారు.ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ తక్కె ళ్లపల్లి రవీందర్ రావు తోపాటు..వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఆర్.జే.సీ.కృష్ణ..ఖమ్మం జిల్లా సీని యర్ నాయకులు కట్టా కృష్ణార్జున..వైరా నియోజకవర్గ నాయకులు గిరిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఎల్ వోలతో సమావేశమై ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం అమలు తీరును రవీందర్ రావు సమీక్షి ంచి పర్యవేక్షి ంచారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా..ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ఈ సందర్భంగా తక్కెళ్ల పల్లి రవీందర్ రావు మాట్లాడుతూ..ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్ )ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని..అర్హులైన ప్రతి ఒక్కరూ త మ వివరాలను సరి చేసుకోవాలని..ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యండ్రాతి మోహన్రావు,గిద్దగిరి సత్యనా రాయణ,తిమ్మరావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోతు సుమలత,తూతక్కలింగన్నపేట గ్రామ సర్పంచ్ గుగులోతు ప్రవీణ్ నాయక్,ఉపస ర్పంచ్ నామా వెంక య్య,బీఎల్ఏ ఎస్కే ఖాసీం,గడ్డం వెంకటేశ్వర్లు,పూర్ణకంటి నాగరాజు,మాదినేని సాయి,భూక్య శివ,కోనపల్లి నరేష్,చల్లా కోటేశ్వరరావు,ఉపేందర్,బరపాటి వెంకటనా రాయణ,లక్ష ్మయ్య,రవి,భూక్య ధర్మా,కడి యాల సుధాకర్, వినోద్, బాబూలాల్,జరపాల లింగ,అరెం కోటేష్,వాకుడోతు లక్ష ్మణ్ నాయక్, ధారావతు కృష్ణ,యే సుబాబు,రామస్వామి,ఇంజం దేవదాస్,నజీర్ ,నాయకులు,పార్టీ



## ప్రతి ఓటరు తమ ఓటును పరిరక్షించుకోవాలి -

**బీఎల్వోలకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దిశానిర్దేశం**

*వైరా టౌన్ జూలై 15 (ప్రభాతవార్త)*

వైరా పట్టణం మరియు రూరల్ పరిధిలో భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమం పురోగతిపై వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ బీఎల్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని అవసరమైన ఫారాలను నింపించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఓటర్లకు అవగాహన కల్పిస్తూ, తమ ఓటును తాము రక్షి ంచుకోవాల్సి న బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు పూర్తిగా సహకరించి, అవసరమైన వివరాలను బీఎల్వోలకు అందజేసి తమ ఓటు హక్కును పరిరక్షి ంచుకోవాలని



పి లుపునిచ్చారు. ప్ర జాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకమైన ఆయుధమని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే

## కోతుల దాడులతో గ్రామాల్లో నెలకొన్న భయాందోళనలు

**నియంత్రణలో విఫలమైన గ్రామ పంచాయితీలు**

**కోతుల దాడిలో పంచాయతీ కార్యదర్శి కి గాయాలు**

*కారేపల్లి, జులై 15, ప్రభాతవార్త:*

సింగరేణి మండల వ్యాప్తంగా రోజురోజుకు కోతుల బీభత్సం... పెరిగిపోతుంది. పలు ప్రాంతాలలో కోతులు దాడులు చేసిన సంఘటనలో పలువురికి గాయాలవుతున్న గ్రామ పంచాయితీలో కోతుల నివారణలో పూర్తిగా విఫలమవుతున్నట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం కొత్త తండా గ్రామపంచాయతీ కార్యదర్శి హరి మాదారం డోలమైట్ టౌన్షిప్ అందు ఓటర్





జాబితా సర్ కు సంబంధించి విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఒకేసారి కోతులు దాడి చేయడంతో గాయాలయ్యాయి. రోజురోజుకు వానరాల దాడులు పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం గ్రామాల్లో నడిచి వెళ్ళేందుకు కూడా భయపడుతున్నారు. రాత్రి సమయాల్లో సైతం విద్యుత్ దీపాల వద్ద కోతులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఇటీవల కాలంలో మాదారం, పేరుపల్లి, ఇతరప్రాంతాలలో కోతులు ఇళ్ళల్లో ఉన్న పలువురిని గాయపరచడంతో ఆస్పత్రి పాలైయ్యారు. ఇకపోతే పంట పొలాల పరిస్థితి దయానీయంగా మారింది వరి పొలాల్లో వరి ఈనె దశలో ఉన్న తరుణంలో నష్టపరుస్తున్నాయి. దుకానాల నుండి సామానులు తీసుకునేవారి పైనా పిల్లలపైనా కోతులు ఆకారణంగా దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. కోతులను పట్టుకునే విషయంలో పంచాయితీలు నిర్లక్ష ధోరణి అవలంభిస్తూ వెనుకాడుతున్న కారణంగా ఆయా గ్రామాలలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీకుల బాధ్యతలు అప్పగించాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయితీలకు వచ్చే నిధులే తమ పర్యవేక్షణకే సరిపోవడం లేదని కోతులు పట్టివేసేందుకు ఎక్కడ నుండి నిధులు సమకూర్చాలని పలువురు సర్పంచులుఅంటున్నారు. కారేపల్లిలో గల కేజీబీవీలో పక్కనే చెట్లు ఉన్నాయని కోరుతున్నారు. వరద కాల్వ ప్రక్కనే ఉండటంతో పాటు విపరీతమైన చెట్లు ఉండడంతో విద్యాలయ ప్రాంగణంలోనే విపరీతమైన కోతులు సంచరిస్తుండటంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భోజన సమయంలో ఏ మాత్రం ఆదమరచినా అన్నం ప్లేట్లను ఎత్తుకుని కోతులు తీసుకెళ్తున్నాయి. ఇకపోతే కారేపల్లి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల, బీసీ కాలనీ, రైల్వే స్టేషన్ బజారులో వందలాది కోతులు రహదారి మార్గంపైనే సంచరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇటీవల కారేపల్లి సర్పంచ్ వీర ప్రతాపు టోనీ కోతులను పట్టించిన కొన్ని ప్రా పట్టించిన ఫలితం ఏమీ కనపడలేదు.ఇప్పటికైనా పంచాయితీలలో కోతుల బెడద నివారించే క్రమంలో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## వివో బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన ముచ్చర్ల సర్పంచ్

*కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం పరిశీలించా రు.అనంతరం రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను పంచాయతీ సి బ్బంది సహకారంతో తొలగించారు.ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొని ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం నింపుతున్న విషయాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రఘుపతి రెడ్డి సతీమణి ని ఓదార్చిన ఎమ్మెల్యే దంపతులు

## పాడే మోసిన మాజీ మంత్రి సంబాని

*తల్లాడ జులై 15: ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉద్యోగ సంఘం జిల్లా నేత దగ్గుల రఘుపతి రెడ్డి అంత్యక్రియలు బుధవారం అశ్రునయనాలతో ఘనంగా నిర్వహించారు మంగళవారం మధ్యాహ్నం మృతి చెందిన రఘుపతి రెడ్డి దేహాన్ని బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి ఇంటికి తీసుకురాగా కుటుంబ సభ్యులు బంధువులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్త లు వందలాది సంఖ్యలో తరలివచ్చి అంజలి ఘటించారు ఒక మాటలో చెప్పాలంటే రఘుపతి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని చెప్పవచ్చు తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పెద్దదిక్కునే కోల్పోయింది పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి రఘుపతి రెడ్డి జీవం పోసారని చెప్పవచ్చు రఘుపతి రెడ్డి మరణం ప్రధానంగా రెడ్డి సామాజిక వర్గానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి తీరనిలోటని రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఆవేదన వ్యక్తం చేశారు

**రఘుపతి రెడ్డి సతీమణి నీ కుమారు డు ని ఓదార్చిన ఎమ్మెల్యే దంపతులు**

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న దగ్గర రఘుపతి రెడ్డి దేహానికి నివాళులర్పించడం కోసం విచ్చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ మట్టారాగమై దయానందులు రఘుపతి రెడ్డి మృత దేహానికి నివాళులర్పించిన అనంతరం సతీమణి కుమారుని ఓదార్చారు ఆయన మరణం మీ కుటుంబానికి కాకుండా మాకు కూడా వ్యక్తిగతంగా తీరనిలోటని మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు చిన్న కుమారుడు కూడా అనారోగ్యంతో బాధపడుతుండగా ఇద్దరు కూడా ఓదార్చారు

**పాడే మోసిన మాజీమంత్రి సంభాని**

మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రఘుపతి రెడ్డి పాడేమోశారు సాంబార్ మంత్రిగా పనిచేసినప్పుడు రఘుపతి రెడ్డి మండల ఇన్చార్జిగా నియమించారు మాజీ మంత్రి సిద్ధారెడ్డి ద్వారా రఘుపతి రెడ్డి చంద్రశేఖర్ కు దగ్గరయ్యారు 2018 ఎన్నికల సమయంలో అధిష్టానం ఎమ్మెల్యేగా మట్ట రాగమైని అభ్యర్థిగా ప్రకటించడంతో రఘుపతి రెడ్డి అధిష్టానానికి కట్టుబడి కాంగ్రెస్ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు చంద్రశేఖర్ మాత్రం రఘుపతి రెడ్డి పాడే మోయడం దహన సంస్కారాలు అయ్యేంతవరకు స్మశానవాటిక వద్దే ఉన్నారు

**సుడా చైర్మన్ డిసిసి అధ్యక్షుడు నివాళులు**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి రఘుపతి రెడ్డి లేని లోటు తీర్చలేనిదని వాపోయారు సుడా చైర్మన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వీటితోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మీ మ్రెడ్డి గుండేటి వీరారెడ్డి దిరిశాల నరసింహారావు కొమ్మినేని ప్రభాకర్ రావు జక్కంపూడి కిషోర్ గోవింద్ శ్రీనివాసరావు రాయల రాము రిటైర్డ్ గృహ నిర్మాణ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొగ్గుల వెంకటరామిరెడ్డి కాప సుధాకర్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి దీవె లా కృష్ణయ్యతుమ్మలపల్లి రమేష్ పొట్టేటి జనార్దన్ రెడ్డి పగడాల లచ్చిరెడ్డి మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మం సర్పంచులు దీవె లా వెంకటేశ్వరరావు సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు దగ్గులశ్రీనివాసరెడ్డి ఎర్రి నరసింహారావు అయినాల రామలింగేశ్వర శీలం సత్యనారాయణ రెడ్డి డి ఆర్ కే రాజు అన్నం కోటారెడ్డి పోతురాజు కోటయ్య ప్రముఖ వ్యాపారులు రేగళ్ల పుల్లారెడ్డి దగ్గుల నారాయణరెడ్డి వజ్రాల రామిరెడ్డి పైడిపల్లి రవి మర్సకట్ల బాబురావు కాంపల్లి వంశీ బి ముత్తారెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు







## రఘుపతి రెడ్డి మరణం రిటైర్డ్ ఉద్యోగులకు తీరని లోటు

*తల్లాడ జులై 15: ప్రభాతవార్త*

రిటైర్డ్ ఉద్యోగులకు దగుల రఘుపతి రెడ్డి మరణం తీరని లోటని రిటైర్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం పెన్షనర్స్ భవనంలో అత్యవసర



సమావేశం ఏర్పాటు చేసి రఘుపతి మరణానికి సంతాపం ప్రకటించారు ఈ సందర్భంగా ప్రభుత్వం పెన్షనర్స్ కు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఈనెల 20 నుండి ఆందోళనకు సిద్ధమవుతున్న తరుణంలో రఘుపతి రెడ్డి మరణం బాధాకరమన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ వెంకట్ నారాయణ ఎస్ పూర్ణచంద్రరావు కే రామకృష్ణారావు కళ్యాణం కృష్ణయ్య మండేపూడి లక్ష్మయ్య బి రెడ్డి తిరుపతిరెడ్డి ఎస్ మోహన్ రెడ్డి మళ్ళీ డి కోటేశ్వరరావు పాల్గొన్నారు

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*కొడకండ్ల, జూలై 15 ప్రభాతవార్త :*

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలోనీ టీజీఆర్ఎస్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థినులకు స్కూలు యూనిఫాంలను ఆయాపాఠశాల ప్రిన్సిపల్స్ తమ్మీ దిలీప్‌కుమార్, స్వప్నలతో కలిసి ఆమె పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ప్రభుత్వ బడులలో కనీస సౌకర్యాలను మెరుగుపర్చడమే కాకుండా సన్నబియ్యం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, గురుకులాల్లో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సహకారంతో గురుకులాల్లో మెరుగైన వసతులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో ప్రత్యేక ఇంటింటి సర్వే పూర్తిచేస్తాం

### -సర్పంచ్ ఎండి.ఫిరోజుద్దీన్

*బచ్చన్నపేట, జూలై 15 ప్రభాతవార్త :*

ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక ఇంటింటి సర్వే (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేస్తామని పోచన్నపేట గ్రామసర్పంచ్ ఎండి.ఫిరోజుద్దీన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. గ్రామంలోని ప్రతిఇంటికి వెళ్లి అర్హులవివరాలను పారదర్శకంగా నమోదు చేస్తున్నామని, ప్రభుత్వం నిర్దేశించిన గడువులో సర్వేపూర్తి చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. అధికారులు సూచించిన విధంగా ఎలాంటి లోపాలు లేకుండా నమోదు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో గ్రామ వార్డుసభ్యులు, బీఎల్‌వోలు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

*తరిగొప్పుల, జూలై 15 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు బుధవారం యూనిఫామ్స్, ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్, స్పూన్లను సర్పంచ్ అర్జుల జ్యోతి, మండల విద్యాధికారిణి జానకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యమని, బాలికలందరూ ఉన్నతలక్ష్యాలతో చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ బి. సునీత, పంచాయతీ కార్యదర్శి రాము, ఏపీఎం నాగేశ్వరావు, సీసీ కుమారస్వామి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మన హక్కులు సాధనకైపోరాటాలే శరణ్యం

### సిపిఐరాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*ఆళ్లపల్లి 15 జులై ప్రభాతవార్త:*

మన హక్కులు మనం సాధించుకోవాలంటే పోరాటాలే శరణ్యమని తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు సొంది కుటుంబరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్య శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో అరెం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ గిరిజన సమైక్య మండల మహాసభలో వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 ఏళ్ళు గడిచినప్పటికీ రాష్ట్రంలో ఆదివాసి గిరిజనుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని ఈ కంప్యూటర్ కాలంలో కూడా ఆదివాసుల గిరిజనుల పరిస్థితులు ఇంకా వెనుకబడి ఉన్నాయని ఆదివాసి గిరిజన హక్కుల కోసం ఆనాటి కాలం నుండి ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో హక్కులు సాధించుకున్న ఇంకా పోడు భూములు పై పట్టాలు రాక వ్యవసాయం చేసుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా వారి మనుగడకు వారి జీవన శైల ని దృష్టిలో పెట్టుకొని వారి హక్కులు వారికి అందే విధంగా చేయాలని ఆదివాసి గిరిజలకు సంబంధించిన పీసా కమిటీలు పకడ్బందీగా అమలు చేయాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారన్నారు అనేక పోరాటాల ద్వారానే ఈ రోజున ఉపాధి హామీ పథకం వచ్చిందని ఆదివాసులకు హక్కులు కోసం పోరాడాలని పోరాటాల ద్వారానే మన హక్కులు మనం సాధించుకోగలుగుతామని 18 19 తేదీలలో పాల్వంచ లో జరిగే తెలంగాణ గిరిజన సమైక్య మూడవ రాష్ట్ర మహాసభలను గిరిజనులను వేలాదిగా తరలివచ్చి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా గానే మండలంలో తెలంగాణ గిరిజన సమైక్య మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులుగా కొమరం రాంబాబు మండల ప్రధాన కార్యదర్శిగా అరెం రామకృష్ణ సహకార్యదర్శిగా పూసం సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా జోగా మల్లేష్ గొగ్గల బుచ్చయ్య రాజేష్ ఆర్గనైజర్ కార్యదర్శిగా పూణెం వెంకటేష్, కోశాధికారిగా గైరబోయిన సీత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొగ్గల కృష్ణ, కొమరం హనుమంతు, నరెడ్ల రాంబాబు, వజ్జ ఉమా, వజ్జ పగడయ్య ,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ నిబంధనల ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

### మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

### 35వ వార్డులో శానిటేషన్ పనుల పరిశీల

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



మున్సిపల్ నిబంధనల ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సూచించారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 35వ వార్డు అమర్ నగర్ పెర్కవాడలో శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్, నాయకులు చైర్మన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 35వ వార్డు అభివృద్ధికి గాను 53.32 లక్షల రూపాయలు కేటాయించారని, త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించే ఇంటి యజమానులు మున్సిపల్ నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇంటి సెట్ బ్యాక్ ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎసఐఆర్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరు ఎసఐఆర్ ప్రోగ్రాంలో పాల్గొని ఓటర్ నమోదు చేసుకోవాలని, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎలఓ), మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు కౌన్సిలర్లు తమ వార్డుల్లో బీఎలఓ, వార్డ్ ఆఫీసర్ల సహకారంతో ఓటరు నమోదును త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేవానంది రమాదేవి, టీపీఓ నరేష్, టీపీఎస్ వినయ్, వార్డ్ ఆఫీసర్లు మహేష్, సమీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, మెప్మా ఆర్పీ సంధ్య పాల్గొన్నారు.

## ఉచిత పోలీస్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఉచిత పోలీస్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న పెద్దపల్లి జిల్లా యువత కోసం పోలీస్ యువశక్తి ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న పెద్దపల్లి జిల్లా యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర పోలీస్ నియామకాల్లో జిల్లా నుండి అధిక సంఖ్యలో అభ్యర్థులు విజయాలు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను జూలై 19 ఆదివారం ఉదయం 6 గంటలకు గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం సీఈఆర్ క్లబ్ లో నిర్వహించనున్నట్లు చెప్పారు. ముందుగా ఫిజికల్ టెస్ట్, అనంతరం రాత పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పురుష అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు, మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశం పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 17, 2026 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8333044460, 9949725997, 8106807784, 9573688952 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల అనుబంధానికి కన్నీటి వీడ్కోలు

### పెంచుకున్న కుక్క కు సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు

### కుటుంబ సభ్యుడిలా సాగనంపిన దంపతులు

### అంతిమయాత్రలో పాల్గొన్న కాలనీవాసులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

మూగజీవి అయినా.. మనసుకు చేరువైతే కుటుంబ సభ్యుడే అవుతాడని గోదావరిఖని గాంధీనగర్‌లో జరిగిన ఓ ఘటన మరోసారి చాటిచెప్పింది. పద్నాలుగు సంవత్సరాలుగా ఇంటి సభ్యురాలిలా పెంచుకున్న పెంపుడు శునకం ఖిఅమ్ములుఖి మృతి చెందడంతో గుండేటి లక్ష్మీ మ-మల్లేశం దంపతులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చి ఖిఅమ్ములుఖి శాశ్వతంగా దూరం కావడాన్ని వారు జీర్ణించుకోలేక బోరున విలపించారు. చిన్నప్పటి నుంచి అప్యాయంగా పెంచుకున్న ఖిఅమ్ములుఖి ఇంటికి కాపలాదారుగానే కాకుండా కుటుంబంలో ఒక సభ్యురాలిగా అందరి ప్రేమను పొందింది. ఇంట్లో సంతోషం, బాధ ఏదైనా కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నట్టే ఆ శునకం కూడా వారితో మమేకమైంది. అలాంటి జీవి మృతి చెందడంతో ఇంటి పెద్దను కోల్పోయినట్టే ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఖిఅమ్ములుఖి పట్ల తమ ప్రేమకు గుర్తుగా దంపతులు సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. పూలతో అలంకరించి, చివరి చూపు చూసి, కన్నీరుమున్నీరుగా వీడ్కోలు పలికారు. ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు గాంధీనగర్ కాలనీవాసులు కూడా పాల్గొని నివాళులర్పించారు. స్వార్థం లేని ప్రేమకు ప్రతిరూపంగా నిలిచిన ఖిఅమ్ములుఖికు ఇచ్చిన ఈ భావోద్వేగ వీడ్కోలు అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. మానవత్వం అంటే మనుషులకే కాదు, మనతో జీవించే ప్రతి ప్రాణికీ ప్రేమ, గౌరవం ఇవ్వడమేనని గాంధీనగర్ ఘటన మరోసారి గుర్తు చేసింది.





## బీటీపీఎస్లో విద్యుత్ ఉద్యోగుల నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15:**




యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీయస్) పరిధిలోని స్టేజ్1, స్టేజ్2 లలో యాష్, కోల్ ప్లాంట్లను ప్రైవేటీకరించాలనే ప్రతిపాదనలకు నిరసనగా... తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు బుధవారం బీటీపీఎస్ ప్రధాన గేటు ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ బీటీపీయస్ రీజినల్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పాక్షిక ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యాజమాన్యంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయని, అందుకే ఈ నిరసన బాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు. ప్రైవేటీకరణ టెండర్లను రద్దు చేసేంత వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈఏ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి బి. రవిప్రసాద్, టీఎస్ఈఏఈఏ బ్రాంచ్ సెక్రటరీ నరేష్, మహేష్, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎ. వెంకట్రాం, బి. కృష్ణ, శోభన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వే ప్రక్రియను పరిశీలించిన బీజేపీ నాయకులు

**బీర్‌పూర్, ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు విస్తృతంగా పర్యటించి, ఓటర్ల సర్వే (సార్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకుడు నలుమట్ల తిరుపతి, ముప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తుంగూరు గ్రామంలో జరుగుతున్న ఓటర్ల సర్వే ప్రక్రియను నాయకులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో ముఖాముఖిగా ముచ్చటించి, సర్వే ప్రక్రియపై వారికి ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలో చిలుక ఆనంద్ న్యాయవాది చేరిక

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన చిలుక ఆనంద్ న్యాయవాది తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క చేతుల మీదుగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీ కోసం మీలాంటి యువత న్యాయవాదులు నిరంతరం కృషి చేసి పోరాటం చేయాలని అలాగే పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా పని చేయాలనీ కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కవితక్క మాట ఇచ్చారు. కవితక్క నామీద నమ్మకం ఉంచి పార్టీలో చేర్చుకోవడానికి కవితక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి ఇన్‌ఛార్జిగా కొమురయ్య యాదవ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణ రక్షణ సేన పార్టీ పెద్దపల్లి శాసన సభ నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా సలేంద్ర కొమురయ్య యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సలేంద్ర కొమురయ్య యాదవ్‌ను పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పగించినందుకు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన పేర్కొన్నారు.

## కనగర్తిలో ఆకస్మిక వాహనాల తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు.. సీఐ.

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బుధవారం సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, పోత్కపల్లి ఎస్ఐ సనత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల వెంట ద్విచక్ర వాహనాలు సహా ఇతర వాహనాలను తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. మైనర్లు వాహనాలు నడపడం, పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సీఐ రంజిత్ రావ్ సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోత్కపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌టీపీసీ ఈఎస్ఐ డిస్పెన్సరీలో సమస్యలపై జాయింట్ డైరెక్టర్‌కు కార్మిక జేఏసీ వినతి

**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:**

ఎన్‌టీపీసీ టౌన్‌షిప్ (టీటీఎస్)లోని ఈఎస్ఐ డిస్పెన్సరీని బుధవారం సందర్శించిన ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ (వరంగల్) హేమలతకు ఎన్‌టీపీసీ కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. డిస్పెన్సరీలో వైద్యుల కొరత, అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ నాయకులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. డిస్పెన్సరీలో నెలకొన్న సమస్యలను జాయింట్ డైరెక్టర్‌కు వివరించగా, వాటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్లు కార్మిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక వర్గ జిల్లా అధ్యక్షుడు హైమద్ బాబా, హెచ్ఎంఎస్ నాయకుడు డి. సత్యం, బీఎంఎస్ నాయకుడు టి. శ్రీనివాస్, టీయూసీఐ నాయకుడు పి.ఎన్. భూషణ్, కేసీఎంఎస్ నాయకుడు సి.హెచ్. సత్యం, గోదావరి యూనియన్ నాయకుడు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు. కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.



